

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

వివేకా హత్య ఆస్తి కోసం కాదని.., కేవలం రాజకీయ హత్య అని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చెప్పారు. హత్యను టీడీపీపై నెట్టాలంటూ తనపై అవినాష్‌రెడ్డి ఒత్తిడి తీసుకొచ్చారని స్వయంగా వివేకా కుమార్తె సునీతనే తన వాంగ్మూలంలో చెప్పారు. వివేకా హత్య ముమ్మాటికి జగనాసుర రక్తచరిత్రే.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



వివేకా హత్యకు తెలుగుదేశం నాయకులను బాధ్యులను చేయాలని

# భారతి, ఇతరుల ఒత్తిడి

సంచలన విషయాలను వెల్లడించిన వివేకా కుమార్తె డాక్టర్ సునీత

- హత్య జరిగిన వారం రోజులకు సునీతను కలిసిన భారతి, విజయమ్మ, సజ్జల
- ఆందోళనగా కనిపించిన జగన్‌రెడ్డి భార్య భారతి
- టీడీపీ నేతలపై వారిచ్చిన ఫిర్యాదుపై సంతకం చేయలేదన్న సునీత



8

## ఓటమి భయంతో ఉచ్ఛనీచాలు వదిలేసిన జగన్‌రెడ్డి

- ప్రతిపక్ష నేతలను తూలనాడిన ముఖ్యమంత్రిపై కన్నా ధ్వజం

11



శీలం లేని జగన్

# ఇతరులను నిందిస్తున్నాడు



- తల్లి, చెల్లిని వాడుకుని గెంటేసిన ఘనుడు
- నాది కాలేజీ లైఫ్, నీది జైలు లైఫ్
- నా స్విమ్మింగ్‌పూల్ వీడియోలు కావాలంటే నేనే పంపించేవాడిని కదా
- పొదిలి బహిరంగసభలో నిప్పులు చెరిగిన నారా లోకేష్

4,5

# జక్కంపూడి వసూళ్ల రాజ్యం... రాజానగరం!



- రియల్ ఎస్టేట్, జగనన్న కాలనీల్లో దందా
- క్రికెట్ బెట్టింగ్‌కు 3 భవనాలు
- అక్రమాలకు సహకరించని అధికారులపై దాడులు, బదిలీలు
- అటవీ భూముల కైంకర్యం
- ప్యాలెస్‌లు కట్టుకోవడంలో జగన్‌కు పోటీ
- నాలుగేళ్లలో కనీసం రూ.700 కోట్ల అక్రమార్జన

7

ఎందరో మహానుభావులు..

## ఒక్కరే 'చీఫ్' మినిస్టర్



2

## ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు బేఖాతర్

- ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో వాలంటీర్లు
- చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడి లేఖ

3

యువగళం పాదయాత్ర

ఇప్పటి వరకు నడిచిన దూరం: 2152.1 కి.మీ.

22-7-2023 నడిచిన దూరం: 15.4 కి.మీ.

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 162వ రోజు




## 22-07-2023

**తలమళ్ల, మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం (ప్రకాశం జిల్లా).**

**రాజారెడ్డి రాజ్యాంగంలో వైసిపి దొంగలను ప్రశ్నిస్తే కేసులు...అడ్డొస్తే హత్యలే!**

ఈరోజు పొదిలి శివారు పోతవరం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించాను. జోరువర్షాన్ని సైతం లెక్కచేయకుండా పొదిలి ప్రజలు భారీగా తరలివచ్చి యువగళానికి సంఘీభావం తెలపడం చూస్తే సైకో పాలనలో జనం ఎంతలా విసిగిపోయారో అర్థమైంది. పుట్టావారిపాలెంకు చెందిన కుమ్మిత రమాదేవి తమ గోడు విన్నిస్తూ... కడప ఎంపీ అవినాష్ రెడ్డి మామ గండ్లూరి వీరప్రతాప్ రెడ్డి కొనకనమిట్లలో సర్వే నంబర్ 229(410), మిగతా సర్వేనంబర్లలో కలిపి మొత్తం 569 ఎకరాలను అక్రమంగా పట్టాలు సృష్టించాడు. దీనిపై నా భర్త నరసింహారెడ్డి ఆర్డీవోకు ఫిర్యాదు చేయగా, వీరప్రతాప్ మనుషులు మాట్లాడుదాం రమ్మని దారుణంగా హత్య చేశారని కన్నీళ్ల పర్యంతమైంది. ఇప్పటికీ తమకు న్యాయం చేయకుండా బెదిరింపులకు దిగుతున్నారని చెప్పింది. యర్రగొండపాలెం నియోజకవర్గం గడ్డమీదపల్లికి చెందిన సాగనబోయిన సుబ్బారావు తమ సమస్యను తెలియజేస్తూ... మా గ్రామంలోని సర్వే నంబర్ 627/1లో నాకు 2.22 ఎకరాల పొలం ఉంది ఉంది. కానీ మా పొలానికి కొంత దూరంలో వైసీపీ కార్యకర్త వన్నెబోయిన శ్రీను పొలం ఉంది. ఆయన పొలానికి మరోవైపు నుండి దారి ఉన్నా, నా పొలం గుండా అడ్డగోలుగా రోడ్డు వేశారు. మా గ్రామ వీఆర్వో నాసర్ వలి వైసీపీ నాయకుల అక్రమాలకు వంత పాడుతున్నారని వాపోయాడు. అధికారం కోసం సొంత బాబాయినే లేపేసిన రాక్షసుల పాలనలో సామాన్యులకు రక్షణ ఏముంటుంది? రాజారెడ్డి రాజ్యాంగంలో ప్రజల ఆస్తులతోపాటు మాన,ప్రాణాలకు కూడా భద్రతలేదు. ప్రజలంతా చైతన్యవంతులై తిరుగుబాటు చేయడమే ఈ అరాచకానికి విరుగుడు మందు.

పాదయాత్ర దారిలో మార్కాపురానికి చెందిన పలుగురాళ్ల నారాయణ అనే రైతన్న తమ ఇబ్బందులను చెబుతూ...నేను కౌలుకు తీసు కుని 3ఎకరాలు మిర్చి సాగుచేస్తే, నకిలీ నారు కారణంగా రూ.3.60లక్షలు నష్టం వచ్చింది. దీంతో ప్రస్తుతం పొలం కౌలుకు మాను కుని బొప్పాయి కోతకు వెళ్తున్నా. వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే గానీ మా ప్రాంతంలో వ్యవసాయం చేసే పరిస్థితి లేదని చెప్పాడు. పొదిలికి చెందిన శ్రీనివాసులు అనే లారీ ఓనర్ తమ కష్టాలను తెలియజేస్తూ...గతంలో నాకు 6లారీలు ఉండగా, వాటిని గ్రానైట్ రాళ్ల రవాణాకు పెట్టేవాడ్ని. అప్పట్లో ప్రతి మార్చిలో క్యాపిటల్ ట్యాక్స్‌ను రూ.1500 చెల్లించేవాళ్లం. ఇప్పుడు మూడు నెలల ట్యాక్స్ ను 30 శాతం పెంచారు. రూ.200 ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను చిన్న బండ్లకు రూ.17,500, పెద్ద బండ్లకు రూ.20 వేలు వరకూ పెంచారు. ఈ ప్రభుత్వం వచ్చాక రాత్రిపూట ఆపి భారీగా జరిమానాలు విధిస్తుండటంతో తట్టుకోలేక మూడింటిని అమ్మేశానని తెలిపాడు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో వైసిపి దొంగలు తప్ప మరెవరూ వ్యాపారాలు చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి.


పొదిలిలో కొందరు స్థానికులు ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి అండ్ గ్యాంగ్ అక్రమాల చిట్టాను నాకు అందజేశారు. ఈ గ్యాంగ్ కి హెడ్ ఎమ్మెల్యే అయితే, ఆయన తమ్ముడు కృష్ణమోహన్ రెడ్డి, మామ ఉడుముల శ్రీనివాస రెడ్డి, బావమరిది ఉడుముల అశోక్ రెడ్డి, పాండురంగా రెడ్డి సభ్యులు. ఈ గ్యాంగ్ రాష్ట్రంలోనే అతి పెద్ద భూకుంభకోణానికి పాల్పడింది. మార్కాపురం మెడికల్ కాలేజ్ చుట్టుపక్కల ఉన్న రాయవరం, ఇడుపూరు, గోగులదిన్నె, గుబ్బూరు గ్రామాల్లో రూ. 750 కోట్ల విలువైన 378 ఎకరాల ప్రభుత్వ భూమిని కొట్టేశారు. మెడికల్ కాలేజ్ వస్తుందని తెలుసుకుని కుందూరు సురారెడ్డి, మస్తాన్ వలీ, ఎల్లయ్య తదితర బినామీల పేర్లతో 378 ఎకరాలు దోచేశారు. ఈ స్కాంలో జగన్ కి కూడా వాటా ఉంది. రామచంద్రాపురంలో 5 ఎకరాలు, పెద్ద యాచవరంలో 45 ఎకరాలు, రాజుపాలెంలో 6 ఎకరాలు, మార్కాపురం టౌన్ లో 11 ఎకరాలు, చింతకుంటలో 90 ఎకరాలు, భూపతిపల్లెలో 105 ఎకరాలు, గజ్జలకొండలో 19 ఎకరాల భూమిని మింగేశారు. మార్కాపురంలో ప్రజలు, వ్యాపారస్తులు జీఎస్టీతో పాటు కుందూరు - ఉడుముల ట్యాక్స్ కట్టాల్సి వస్తోంది. పాపపు సొమ్ముతో పొదిలిలో ఒక చర్చికి సంబంధించిన భూమిని కబ్జా చేసి, రూ.50 కోట్ల విలువైన ఆసుపత్రి నిర్మించారు. మూసి, గుండ్లకమ్మ నదుల నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. రేషన్ బియ్యాన్ని కృష్ణపట్నం పోర్టుకి తరలించి నెలకి కోటి కొట్టేస్తున్నారు. గ్రావెల్ దందా, బెల్టు షాపులతో మార్కాపురాన్ని మాఫియాలకు అడ్డాగా మార్చేశారు. ఇటువంటి అనకొండల భరతం పట్టడానికే నేను యువగళం ప్రారంభించాను... ప్రజలంతా నాతో గొంతు కలపండి.

Yours
Nara Lokesh

### యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన మొత్తం దూరం: 2152.1 కి.మీ.
నిన్న నడిచిన దూరం: 15.4 కి.మీ.
163వ రోజు (23-7-2023) పాదయాత్ర వివరాలు
మార్కాపురం/సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గాలు (ప్రకాశం జిల్లా)

సాయంత్రం
2.00–తలమళ్లలో పొగాకు రైతులతో ముఖాముఖి.
4.00 – తలమళ్ల క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
5.00 – తలమళ్లలో రైతులతో సమావేశం.
5.45 – గోగినేనివారి పాలెంలో స్థానికులతో సమావేశం.
6.45 – ఉప్పలపాడులో స్థానికులతో సమావేశం.
7.45 – పాదయాత్ర సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశం.
8.15 – మర్రిచెట్లపాలెంలో స్థానికులతో మాటామంతీ.
9.00 – బూదవాడలో స్థానికులతో సమావేశం.
9.30 – రామతీర్థంలో స్థానికులతో సమావేశం.
12.00– చీమకుర్తి శివారు విడిది కేంద్రంలో బస.









## ఎందరో మహానుభావులు..
# ఒక్కరే 'చీప్' మినిస్టర్

తనపై వ్యక్తిగత విమర్శలు చేసిన జగన్‌ను ఉద్దేశిస్తూ టీడీపీ యువనేత నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. అందులో 'ఎందరో మహానుభావులు.. ఒక్కరే 'చీప్' మినిస్టర్' అంటూ లోకేష్ ఓ ఫోటోను షేర్ చేశారు. అందులో ఏపీకి సేవలు అందించిన మాజీ సీఎంలందరూ ఒకవైపు ఉండగా.. సందర్భం ఏదైనా వెకిలి నవ్వులు చిందించే జగన్ మరోవైపు ఉన్నారు. ఈ సందర్భంగా చీఫ్ మినిస్టర్స్ వర్సెస్ చీప్ మినిస్టర్ అంటూ లోకేష్ సదరు ఫోటోకు క్యాప్షన్ పెట్టారు.

చైతన్యరథం

# కుప్పంలో టీడీపీ మరింత బలోపేతానికి చర్యలు

## కొత్తగా రెండు విభాగాల ఏర్పాటు

అమరావతి: కుప్పం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు నియోజకవర్గ స్థాయిలో కొత్తగా రెండు విభాగాలను (పార్టీ విస్తరణవిభాగం,కార్యకర్తల సంక్షేమ విభాగం) ఏర్పాటుచేశారు. డాక్టర్ బీఆర్ సురేష్‌బాబుకు రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ పదవితో పాటు కుప్పం నియోజకవర్గ పార్టీ విస్తరణ విభాగం కన్వీనర్ బాధ్యతలు అప్పగించారు. కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సంక్షేమ విభాగం కన్వీనర్‌గా డీఎస్ త్రిలోక్‌ను నియమించారు. కుప్పం మండలానికి చెందిన మణిని రాష్ట్ర తెలుగు యువత అర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. రామకుప్పం మండలానికి చెందిన గిరిబాబు నాయక్‌ను ఐటీడీపీ అర్గనై జింగ్ సెక్రటరీగా నియమించారు. పార్టీ విస్తరణ విభాగం సభ్యులుగా వీజీ ప్రతాప్, కన్నన్, వెంకటరమణ (బాబు), మంజునాథ్(పూల మంజు), భాస్కర్, రాజారాం, బాబు, చిన్నతంబి, రామచంద్రలను నియమించారు. కార్యకర్తల సంక్షేమ విభాగం సభ్యులుగా వెంకటరమణ(నాను), సింగరి శ్రీనివాస్, శకుంతల, డీకే చంద్రశేఖర్, శ్రీనివాసులు, రామన్న, త్యాగరాజు, గని, ఉయ్యాల జయరామిరెడ్డిలను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు బేఖాతర్

- ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో వాలంటీర్లు
- చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడి లేఖ



అమరావతి: ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలకు విరుద్ధంగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొంటున్న వాలంటీర్లు, అందుకు అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్లను తెలుగు దేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. గత జూలై 20న రాజకీయ పార్టీలతో జరిపిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఇచ్చిన హామీ రాష్ట్రంలో శుక్రవారం నుంచి ప్రారంభమైన ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ఉల్లంఘనకు గురి కావడం ఆందోళనకరమని ఆయన వ్యాఖ్యానించారు. నిబంధనలు ఉల్లంఘించి ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొంటున్న వాలంటీర్లపైనా, అందుకు అనుమతినిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవటంతో పాటు, ఇలాంటివి మరెక్కడా జరగకుండా చూడాలని శనివారం రాసిన లేఖలో అచ్చెన్నాయుడు కోరారు. ఈ మేరకు పత్రికల్లో వచ్చిన కొన్ని నిదర్శనాలను పేర్కొన్నారు

1. విశాఖ జిల్లా ఆనందపురం మండలం పొడుగుపాలెంలో బీఎల్‌ఓ రమ్యతో పాటు మరియు వాలంటీర్ శ్రావణి పాల్గొన్నారు. ఏకేపీ
2. విశాఖ నగర పరిధిలోని గాజువాక 40వ వార్డు ఏకేసీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో బీఎల్‌ఓ రాజబాబుతో పాటు మరియు వాలంటీర్ మహేష్ పాల్గొన్నారు.
3. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి మండలం కోటాల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బీఎల్‌ఓ మణికంఠతో పాటు వాలంటీర్ సహదేవ పాల్గొన్నారు.
4. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి మండలం కోటాల, ఇందిరమ్మ కాలనీలో జరిగిన కార్యక్రమంలో బీఎల్‌ఓ శ్రీనివాసులుతో పాటు వాలంటీర్ వలీ పాల్గొన్నారు.
5. వెలుదుర్తిలో జరిగిన ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో విద్యానగర్ బీఎల్‌ఓ రామకృష్ణతో పాటు వాలంటీర్ రఫీ పాల్గొన్నారు.

ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని అధికారులకు సరైన దిశానిర్దేశం చేసి, నిబంధనలు ఉల్లంఘించిన సంబంధిత వ్యక్తులపై కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని తన లేఖలో అచ్చెన్నాయుడు కోరారు.

### బస్సు ప్రమాదంలో

## ముగ్గురు మృతిపై చంద్రబాబు సంతాపం

అమరావతి: అన్నమయ్య జిల్లా పుల్లంపేట వద్ద ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన ఘటన తనను తీవ్రంగా బాధించిందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆర్టీసీ బస్సు తిరుపతి నుంచి కడప వెళ్తుండగా జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవటం బాధాకరం అన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అయన కోరారు.
గాయ పడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.
మృతుల కుటుంబాలకు ప్రగాడ సానుభూతి తెలియజేశారు.

## 25న విద్యాసంస్థల బంద్

అమరావతి: వైసీపీ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యం లో ఈ నెల 25న విద్యాసంస్థల బంద్‌కు పిలుపు ఇచ్చారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలని, ప్రభుత్వ అనుమతిలేని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్‌పై బంద్ నిర్వహిస్తున్నట్లు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్ శనివారం తెలిపారు.




# శీలం లేని జగన్ ఇతరులను నిందిస్తున్నాడు

మార్కాపురం: శీలం లేని జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యర్థుల వ్యక్తిత్వం గురించి అనుచిత విమర్శలు చేస్తున్నాడని యువనేత నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తల్లిని, చెల్లిని అవసరానికి వాడుకుని తరువాత మెడపట్టి బయటకి గెంటేసే చీప్ క్యారెక్టర్ తనది కాదన్నారు. ఒక క్రిమినల్ నేడు తన క్యారెక్టర్ గురించి మాట్లాడుతున్నాడు, ఏపీలో అడుగుపెడితే కాళ్లు విరగ్గొడతా అని మాబాబు అనలేదు జగన్,మీ బాబే అన్నాడు,సొంతతండ్రే నిన్ను రాష్ట్రంలో అడుగుపెట్టవద్దని అన్నాడంటే నీ క్యారెక్టర్ ఎంత వరస్ట్ో అర్థమవుతోందని లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రకాశం జిల్లా పొదిలి పాతబస్టాండు సెంటర్‌లో శనివారం జరిగిన బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ పదోతరగతి పేపర్లు కొట్టేసి నేను జైలుకెళ్లలేదు, తల్లిని, చెల్లిని మెడ పట్టి బయటకి గెంటేసే చీప్ క్యారెక్టర్ నాది కాదు, సొంత బాబాయ్‌ని లేపిసి గుండెపోటు కథ చెప్పే క్యారెక్టర్ నాది కాదు,నాకు క్యారెక్టర్ ఉంది.. క్యాలిబర్ ఉంది, ఏ తప్పు చెయ్యలేదు కాబట్టే జనంలో తలెత్తుకొని తిరుగుతున్నా. నీది చీప్ క్యారెక్టర్ కాబట్టే పరదాలు కట్టుకొని తిరుగుతున్నావ్. నాది కాలేజ్ లైఫ్... నీది జైల్ లైఫ్... నాకు కాలేజ్ మేట్స్ ఉంటే నీకు జైల్ మేట్స్ ఉంటారు. పర్సనల్ ఎటాక్ చేస్తానంటే నేను రెడీ..నువ్వు రెడీనా?

## కావాలంటే నేనే నీకు వీడియోలు పంపిస్తా!

పీకడానికి ఏమి(లేక పబ్జి ఆడుకుంటూ యూట్యూబ్ వీడియోలు చూసుకుంటున్నాడు. స్విమ్మింగ్ పూల్ వీడియో చూసాడట.. స్విమ్మింగ్ పూల్‌లో స్విమ్మింగ్ చెయ్యకపోతే జాగింగ్ చేస్తామా? 20 సంవత్సరాలక్రితం ఫ్రెండ్స్‌తో స్విమ్మింగ్‌కివెళ్ళాను అందులో తప్పేంటి? ఫ్రస్ట్రేటెడ్ బాయ్ జగన్ యూట్యూబ్‌లో చూడాల్సిన ఖర్మ నీకెందుకు,నన్ను అడిగితే నేను స్విమ్మింగ్ చేసే వీడియో నీకు వాట్సప్‌లో పంపేవాడిని.మాకు యూట్యూబ్ వీడియోలు అవసరం లేదు జగన్, గూగుల్ టేకవుట్ చాలు. ఎవరు ఎవరికి కాల్ చేసారు. ఎంత టైం మాట్లాడుకున్నారు. వాళ్లిద్దరూ అన్నిసార్లు కాల్స్ ఎందుకు మాట్లాడుకున్నారో తెలిస్తే నీకు గుండెపోటు వస్తుంది.

## మార్కాపురం నేలపై పాదయాత్ర అదృష్టం

యువగళం..మనగళం..ప్రజాబలం.

యువగళం జగన్‌కి భయం పరిచయం చేసింది. కలలో కూడా జగన్‌కి లోకేషే కనపడుతున్నాడు. యువగళం దెబ్బకి జగన్ ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నాడు. వెంకటగిరి సభలో జగన్ ఫ్రస్ట్రేటెడ్ బాయ్‌గా మారాడు.అందుకే జగన్‌పేరు ఫ్రస్ట్రేటెడ్ బాయ్ అని పెట్టాను. మార్కాపురం మాస్ జాతర అదిరిపోయింది. దేశం మొత్తం అక్షరాలు దిద్దింది మార్కాపురం పలకల పైనే. శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయం, వెలిగొండ వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉన్న పుణ్యభూమి మార్కాపురం.ఎంతో ఘనచరిత్రఉన్న మార్కాపురం నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.

## బాబాయి ఆత్మ జగన్‌ను వెంటాడుతోంది!

జగన్‌కి ఆత్మలతో మాట్లాడే జబ్బు ఉంది. అన్ని ఆత్మలతో మాట్లాడి బాబాయ్ ఆత్మతో మాత్రం మాట్లాడటం లేదు. బాబాయ్ ఆత్మకి కోపం వచ్చింది. అందుకే బాబాయ్ అత్మ జగన్‌ని వెంటాడుతుంది. సొంత చెల్లి సీబీఐకి వాంగ్మూలం ఇచ్చింది. ఏంటో తెలుసా? అది జగనాసుర రక్త చరిత్ర అని సొంత చెల్లి చెప్పేసింది.

జగన్ ఇప్పుడు అడుగుతు న్నా మొహం ఎక్కడ పెట్టుకుంటావ్? రాజకీయ కారణాలతోనే బాబాయ్‌ని అబ్బాయిలు లేపేసారని చెల్లి చెప్పేసింది. కోల్డ్ వార్ కాస్తా బ్లడ్ వార్‌గా మారింది అని చెల్లి వాంగ్మూలం ఇచ్చింది. ఇప్పుడు చెప్పండి పిన్ని పసుపు, కుంకుమ చెరిపేసింది ఎవరు? పిన్ని తాళి తెంచింది ఎవరు? చెల్లిపై నిందలు వేసింది ఎవరు? జగన్.



## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్‌కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్‌లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్‌ఛార్జీలు 3సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. కిలో టమాటో రూ.100, కిలో పచ్చిమిర్చి రూ.100,మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు.

## దమ్ముంటే బిల్లులపై వేయండి స్టిక్కర్లు!

జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను.అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్. జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయ హస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడు.

## మహిళల కన్నీళ్లు తుడిచేందుకే మహాశక్తి!

2వేల కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడవడానికే భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3) దీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం:- మహిళలకు ఉచిత ప్రయాణం.

## యువత భవితను దెబ్బకొట్టిన జగన్

జగన్ యువత భవిష్యత్తు పై దెబ్బకొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దుచేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

## రైతుల కోసమే అన్నదాత పథకం

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2.రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టిడిపి మీకు అండగా ఉంటుంది. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం.

## ఉద్యోగులనూ వదలని సైకో జగన్!

సైకో జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది.

## బిసిల రక్షణ కోసం ప్రత్యేకచట్టం

సైకోపాలనలో 26 వేల బిసిలపై అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. జగన్ పాలనలో మైనార్టీలను చిత్రహింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హజీరా. ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధికి నిధులు కూడా ఇవ్వడం లేదు.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# శీలం లేని జగన్ ఇతరులను నిందిస్తున్నాడు



## ప్రకాశం జిల్లాకు జగన్ పీకిందేమిటి?

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు జిల్లా ప్రజలు 2019లో టీడీపి గౌరవాన్ని నిలబెట్టారు. 4 సీట్లు గెలిపించారు. 2024 లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉమ్మడి ప్రకాశం జిల్లా ని గుండెల్లో పెట్టుకొని అభివృద్ధి చేస్తాం. 2019 లో వైసిపి 8 సీట్లు గెలిచింది. టిడిపి ఎమ్మెల్యే ని కూడా పార్టీలో చేర్చుకున్నారు. మొత్తం 9 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు అంటే జిల్లా ఎలా అభివృద్ధి చెందాలి? అభివృద్ధి లో దూసుకెళ్ళాలి. కానీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కి జగన్ పీకింది ఏంటి? వెలిగొండ ప్రాజెక్ట్ పనులు ఏడాదిలో పూర్తి చేస్తా అన్నాడు. పూర్తి చేసాడా ? 6 సార్లు తేదీలు మార్చాడు. నడికుడి - కాళహస్తి పనులు రైల్వే పనులు పూర్తి అయ్యాయా?

## ఉపాధి అవకాశాలను దెబ్బతీశాడు

నేషనల్ ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటు కోసం టిడిపి హయాంలో భూసేకరణ చేసాం. అ ప్రాజెక్ట్ జగన్ పాలనలో ఎత్తిపోయింది. రాయల్టీ, కరెంట్ ఛార్జీలు పెంచి గ్రానైట్ పరిశ్రమను దెబ్బతీసాడు. దొనకొండ వద్ద ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చెయ్యాలని టిడిపి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఆ ప్రాజెక్టుని అటక ఎక్కించింది జగన్ ప్రభుత్వం. గుండ్లకమ్మ ప్రాజెక్టును నాశనం చేసాడు.గేటు కొట్టుకుపోయింది. ప్రాజెక్టులోని నీరు మొత్తం ఖాళీచేసారు. జగన్ అసమర్థత కారణంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు ప్రమాదంలో పడింది. 12 వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే ఏషియన్ పల్ప్అండ్ పేపర్పరిశ్రమను తీసుకొస్తే జగన్ తన్ని తరిమేసాడు.అది వచ్చి ఉంటే ఇక్కడ సుబాబుల్, జామాయిల్ రైతులకు ఎంతో మేలు జరిగేది.

## మార్కాపురంలో చోటా నయీమ్ గ్యాంగ్!

మార్కాపురంలో దొంగలు పడ్డారు. ఆ దొంగ గ్యాంగ్ పేరు చోటా నయూమ్ గ్యాంగ్. ఈ గ్యాంగ్ కి హెడ్ నాగార్జునరెడ్డి, తమ్ముడు కృష్ణమోహన్ రెడ్డి, మామ ఉడుముల శ్రీనివాసరెడ్డి, బావమరిది ఉడుముల అశోక్రెడ్డి, పాండురంగా రెడ్డి చోటా నయూమ్ గ్యాంగ్ సభ్యులు. ఈ గ్యాంగ్ రాష్ట్రంలోనే అతి పెద్ద భూకుంభకోణానికి పాల్పడింది. మార్కాపురం మెడికల్ కాలేజ్ చుట్టుపక్కల ఉన్న రాయవరం, ఇడుపూరు, గోగులదిన్నె, గుబ్బారు గ్రామాల్లో 378 ఎకరాల ప్రభుత్వ భూమిని కొట్టేసారు. ఒక్కో ఎకరం విలువ ఎంతో తెలుసా?రూ. 2కోట్లు. మొత్తం స్కాం విలువ రూ.750 కోట్లు. ఈ స్కాం వెనుక క్విడ్ ప్రో కో ఉంది. ఈ స్కాంలో జగన్‌కి కూడా వాటా ఉంది. మెడికల్ కాలేజ్ వస్తుందని తెలుసుకుని కుందూరు సురారెడ్డి, మస్తాన్ వలీ, ఎల్లయ్య ఇలా అనేక మంది బినామీల పేర్లతో 378 ఎకరాలు కొట్టేసారు. ఆ ఆధారాలు నేను ఈ బహిరంగ సభ వేదికగా బయటపెడుతున్నాను.

## మార్కాపురంలో కుందుల-ఉడుముల ట్యాక్స్

రామచంద్రాపురంలో 5ఎకరాలు, పెద్ద యాచవరంలో 45 ఎకరాలు, రాజుపాలెంలో 6 ఎకరాలు, మార్కాపురం టౌన్‌లో 11 ఎకరాలు, చింతకుంటలో 90 ఎకరాలు, భూపతి పల్లె లో 105 ఎకరాలు, గజ్జలకొండలో 19ఎకరాల భూమిని ఈ చోటా నయూమ్ గ్యాంగ్ కొట్టేసింది.ఆఖరికి దేవుడ్ని కూడా వదలలేదు ఈ చోటా నయూమ్ గ్యాంగ్. శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయానికి చెందిన భూమిని కొట్టేసారు. మార్కాపురంలో ప్రజలు, వ్యాపారస్తులు జిఎస్టీ తో పాటు కేయూటి కూడా కట్టాలి. చోటా నయూమ్ గ్యాంగ్ కేయూటి వసూలు చేస్తుంది. కేయూటి అంటే కుందూరు - ఉడుముల ట్యాక్స్.

## చర్చి ఆస్తులు కబ్జాచేసి ఆసుపత్రి!

పొదిలిలో ఒక చర్చికి సంబంధించిన భూమిని కబ్జా చేసి ఉడుముల ఆసుప్రతిని నిర్మించారు. ఎమ్మెల్యే బావమరిది అశోక్‌రెడ్డి, మామ శ్రీనివాసులరెడ్డి కలెక్ట్ చేసిన కేయూటి తో రూ.50 కోట్లు విలువైన ఉడుముల ఆసుపత్రి నిర్మించారు. పేదవాళ్లు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవాలి అంటే ఆరోగ్య శ్రీ ఈఓగా పనిచేస్తున్న అశోక్‌రెడ్డికి కేయూటి కట్టాల్సిందే. చోటా నయూమ్ గ్యాంగ్ మార్కాపురంకి డ్రగ్స్ తీసుకువస్తున్న సమయంలో దరిమడుగులో ఎస్ఈబి అధికారులు పట్టుకున్నారు. ఈ డ్రగ్ దందా బయటపకుండా మంత్రిఆదిమూలపు సురేష్ స్వయంగా రంగంలోకి దిగి కేసు లేకుండా చేసారు. మూసి, గుండ్లకమ్మ నదుల నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. రేషన్ బియ్యాన్ని కూడా వదలలేదు ఈ చోటా నయూమ్ గ్యాంగ్. కృష్ణపట్నం పోర్టుకి తరలించి నెలకి కోటి కొట్టేస్తున్నారు. చోటా నయూమ్ గ్యాంగ్ గ్రావెల్ దందా, బెల్టు షాపులతో లిక్కర్ మాఫియా నడుపుతుంది.

## మార్కాపురానికి ఇచ్చిన హామీలేవి?

జగన్ మార్కాపురం కి అనేక హామీలు ఇచ్చాడు. వెలిగొండ పూర్తిచేసి సాగు, తాగు నీరు ఇస్తానని చెప్పాడు. పొదిలి లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేస్తానని అన్నాడు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేస్తానని అన్నాడు. ఇచ్చిన ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు. మార్కాపురం ని అభివృద్ధి చేసింది టిడిపి. నారాయణ రెడ్డి నా వెంట పడి మరీ మార్కాపురం కి నిధులు తీసుకొచ్చారు. రూ.1500 కోట్లతో మార్కాపురాన్ని అభివృద్ధి చేసింది టిడిపి. సాగు, తాగు నీటి పథకాలు, సిసి రోడ్లు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, పేదలకు ఇళ్లు, ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించింది టిడిపి. మార్కాపురంలో టిడిపి చేసిన అభివృద్ధి చెప్పాలంటే ఒక రోజు పడుతుంది. అందుకే వివరాలు అన్ని మీడియా కి రిలీజ్ చేస్తాను.

## అధికారంలోకి వచ్చాక వెలుగొండ పూర్తి

టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి పిల్ల కాలువల ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తాం. పొదిలి మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందేలా ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మెడికల్ కాలేజ్ పనులు పూర్తిచేస్తాం. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. మార్కాపురంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పనులు మనం ప్రారంభించాం. జగన్ వచ్చి అ పనులు ఆపేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కోల్డ్ స్టోరేజ్ పనులు పూర్తిచేస్తాం. టిడిపి హయాంలో 4800 టిడ్కో ఇళ్లు నిర్మించాం. 10 శాతం పనులు పూర్తి చెయ్యలేని చెత్త ప్రభుత్వం ఇది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు పూర్తి చేసి టిడ్కో ఇళ్లు అందిస్తాం.

## ఆ భూములన్నీ పేదలకు పంచుతాం

జగన్ దెబ్బకి పలకల తయారీ పరిశ్రమ సంక్షభంలో పడింది. సుమారు 15 వేల మంది ఈ రంగం పై ఆధారపడ్డారు. రాయల్టీ, పన్నులు, కరెంట్ ఛార్జీలు జగన్ విపరీతంగా జగన్ పెంచేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన పలకల తయారీ పరిశ్రమను కాపాడతాం. సబ్సిడీలు అందిస్తాం. మార్కాపురం పలకలను ప్రమోట్ చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురంలో జరిగిన ల్యాండ్ స్కాంలపై ప్రత్యేక సిట్ వేస్తాం. కొట్టేసిన ప్రతి ఎకరా వెనక్కి తీసుకుని పేదలకు పంచేస్తాం. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని వేధిస్తున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టను. వడ్డీతో సహా చెల్లిస్తా. మార్కాపురం లో ఉన్నా మలేషియా పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా.







# పోటెత్తిన పొదిలి... ఎటూచూసినా జనసంద్రమే!

- జోరు వానలోనూ యువనేతకు అపూర్వస్వాగతం
- అడుగడుగునా జననీరాజనం... వినతుల వెల్లువ



మార్కాపురం: యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు పొదిలి పట్టణంలో జనం పోటెత్తారు. లోకేష్ రాకతో పొదిలి వీధులన్నీ జనసంద్రంగా మారాయి. జోరువానను సైతం లెక్కచేయకుండా లోకేష్‌కు పొదిలి ప్రజలు కనీవినీ ఎరుగని రీతిలో ఘనస్వాగత పలికారు. 162వ రోజు యువగళం పాదయాత్ర పొదిలి శివారు పోతవరం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. యువనేతను చూసేందుకు మహిళలు, యువత, వృద్ధులు భారీగా రోడ్లపైకి తరలివచ్చారు. పొదిలి పాతబస్టాండు సెంటర్‌లో నిర్వహించిన బహిరంగసభకు నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. సభాస్థలికి నలుదిక్కులా రోడ్లన్నీ కిటకిటలాడాయి. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న భవనాల పైకి ఎక్కి లోకేష్‌కి అభివాదం తెలిపారు. దారి పొడవునా పెద్దఎత్తున జనంరోడ్లపైకి వచ్చియువనేతకు సమస్యలు విన్నవించుకున్నారు. నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయాయని మహిళలు ఆవేదన చెందారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలపై పన్నుల భారం తగ్గిస్తామని యువనేత భరోసా ఇచ్చారు. పోతవరం నుంచి ప్రారంభమైన పాదయాత్ర పొదిలి పాతబస్టాండు, కాటూరివారిపాలె మీదుగా తలమళ్ల విడిది కేంద్రానికి చేరుకుంది. 162వరోజు యువనేత లోకేష్ 15.4 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2152.1 కి.మీ. మేర కొనసాగింది. ఆదివారం నాడు యువగళం పాదయాత్ర సంతనూతలపాడు నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది.

## మాపై దాడి చేసి మా పైనే కేసులు
### : పోతవరం గ్రామ ప్రజలు

మార్కాపురం నియోజకవర్గం పోతవరం గ్రామ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో వినాయకుడి నిమజ్జనం సమయంలో వైసీపీ వాళ్లు మాపై దాడి చేశారు. దాడి చేసిన వారిని వదిలిపెట్టి మాపై తిరిగి పోలీసులు కేసులు పెట్టారు. మేం ఏం తప్పుచేశామని ఎస్పైని నిలదీశామని ఎఫ్.ఐ.అర్ నమోదు చేశారు. 10నెలలుగా కోర్టులు చుట్టూ మేం తిరుగుతున్నాం. ఈ కేసుల్లో మహిళలను కూడా పోలీసులు ఇరికించారు. మాకు నేటికీ న్యాయం జరగలేదు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

**అమాయకులపై కేసులన్నీ ఎత్తేస్తాం**

రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక నయాౖట్రెడ్ నడుస్తోంది. అధికారపార్టీ అరాచకాలను ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం నిత్యకృత్యంగా మారింది. బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు వారిపైనే ఎదురుకేసులు పెడతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక తప్పుడు కేసులు పెట్టిన పోలీసులపై విచారణ జరిపి, ఉద్యోగాలనుంచి తొలగిస్తాం. వైసిపినేతల వత్తిడితో అమాయకులపై బనాయించిన కేసులన్నీ ఎత్తేస్తాం.

## తాగేందుకు నీరు లేదు:
### పొదిలి 4వవార్డు ప్రజలు

పొదిలి 4వవార్డు ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వర్షాలు లేని సమయంలో కనీసం మాకు సాగు, తాగునీరు కూడా దొరకని పరిస్థితి నెలకొంది. పనులకోసం వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పొదిలి పట్టణానికి వెలుగొండ ప్రాజెక్టు నికరజలాలు కేటాయించాలి. పొదిలిలోని ముస్లిం మైనారిటీలకు రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటుచేయాలి. దుల్హాన్ పథకానికి చదువుతో లింకుపెట్టడంతో పేదలకు అందడం లేదు, విద్యార్హతతో సంబంధంలేకుండా పేద ముస్లింలందరికీ ఈపథకం వర్తింపజేయాలి. పొదిలిలో గత ప్రభుత్వంలో మంజూరుచేసిన షాదీఖానా పనులు వైసిపి ప్రభుత్వం వచ్చాక నిలిపివేశారు, మీరు అధికారంలోకి వచ్చాక షాదీఖానా నిర్మాణం పూర్తిచేయాలి. పొదిలి పట్టణంలో దాదాపు 3కి.మీ.మేర ట్రాఫిక్ రద్దీతో ఇబ్బందిగా ఉంది. గత ప్రభుత్వంలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి సర్వే కూడా పూర్తయింది. మీరు వచ్చాక బైపాస్ రోడ్డు నిర్మించాలి. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలను పునరుద్ధరించాలి.

**ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తాం**

ప్రజలకు గుక్కెడునీళ్లివ్వలేని దివాలాకోరు ముఖ్య మంత్రి సంక్షేమానికి లక్షలకోట్లు వెచ్చిస్తున్నానని నమ్మబలుకుతున్నాడు. టీడీపి అధికారంలోకి వచ్చాక పొదిలి పట్టణానికి వెలుగొండ నీళ్లుతెచ్చి, ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి అంద జేస్తాం. పొదిలిలో నిలచిపోయిన షాదీఖానా పూర్తిచేస్తాం, విద్యార్హతలతో సంబంధం లేకుండా గతంలో మాదిరి పేద ముస్లిం లందరికీ దుల్హాన్ పథకాన్ని అమలు చేస్తాం. పొదిలి పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టి ట్రాఫిక్ కష్టాలు తొలగిస్తాం. ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పొరే షన్లను బలోపేతంచేసి సబ్సిడీ రుణాలను అందజేస్తాం.

## కనీస వసతులు లేవు:
### కాటూరివారిపాలెం గ్రామస్తులు

పొదిలి నగరపంచాయితీ కాటూరివారిపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో 200 ఎస్టీ, 150 ఎస్సీ, 150బిసి కుటుంబాలు ఉన్నాయి. వీరికి 1986లో టిడిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లు తప్ప ఎటువంటి కనీస వసతులు లేవు. బిసి కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఏడాదికాలంగా మంచినీటి సరఫరా నిలిపివేయడంతో నీరు కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. టిడిపి ప్రభుత్వం వచ్చాక మా గ్రామ సమస్యలు పరిష్కరించండి.

**రోడ్లు, డ్రైనేజ వంటి సౌకర్యాలు కల్పిస్తాం**

ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల ఓట్లతో అధికారం చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి ఆవర్గాలకు పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఆయావర్గాల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించి తీరనిద్రోహం చేశారు. స్థానిక సంస్థల్లో బ్లీచింగ్ పౌడర్, కరెంటు బిల్లులకు కూడా నిధుల్లేని దుస్థితి కల్పించారు. కేవలం పన్నుల బాదుడు కోసం శివారు గ్రామాలను మున్సిపాలిటీల్లో కలిపి, మౌలిక సదుపాయాలను పట్టించుకోలేదు. వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ కుళాయి అందజేసి 24/7 స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కాటూరివారిపాలెంలో రోడ్లు, డ్రైనేజీ వంటి సౌకర్యాలు కల్పిస్తాం.







చైతన్యరథం

# జక్కంపూడి వసూళ్ల రాజ్యం... రాజానగరం!




తన అమ్మగారికి పసుపు-కుంకుమ కింద వచ్చిన 4ఎకరాల భూమిని ఆర్థిక ఇబ్బందులతో జక్కంపూడి కుటుంబం ఏనాడో అమ్ముకున్నా మొదటిసారి రాజానగరం ఎమ్మెల్యేగా ఎన్నికైన జక్కంపూడి రాజా గత నాలుగేళ్లలోనే అధమపక్షం రూ.700 కోట్ల ఆస్తికి అధిపతి అయ్యాడంటే రాజానగరంలో ఈ రాజా దోపిడీ సామ్రాజ్యం ఏ మేరకు విస్తరించిందో తెలుస్తోంది.

ప్రసిద్ధ ఆలయాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డాగా ఉండే రాజానగరం నియోజకవర్గాన్ని అవినీతి,అక్రమాలకు నిలయంగా మార్చి... రూ.2కోట్ల విలువైన విలాసవంతమైన కారులో ఆయన విహరిస్తున్నాడంటే జగన్‌రెడ్డి పాలనలో వైసీపీ శాసనసభ్యుల అవినీతి, అక్రమాల లీలల ఇష్టారాజ్యం సాక్షాత్కారమవుతోంది.

మూడు భవనాల్లో క్రికెట్ బెట్టింగ్‌లు, హవాలా వ్యవహారాలు నడపడం,సొంత రియల్‌ఎస్టేట్ దందాకు ప్రభుత్వ సొమ్ముతో రోడ్లు వేయించుకోవడం, కొండలు, గుట్టల అమ్మకాలు, అటవీ భూములను కైంకర్యం చేసి జగనన్న కాలనీలకు అమ్మి సొమ్ములు దండుకుని రాష్ట్రంతోపాటు హైదరాబాద్, బెంగుళూరుల్లో దాదాపు 12 విలాస భవనాలు కట్టుకుని తమ నాయకుడు జగన్‌రెడ్డికే పోటీదారయ్యాడంటే జక్కంపూడి దోపిడీ రాజ్యం ఏ స్థాయికి విస్తరించిందో ఇట్టే తెలిసిపోతోంది.

## క్షేత్రస్థాయి సమాచారం మేరకు ఈ వసూళ్ల రాజా సామ్రాజ్యపు వివరాలు :

### అవినీతికి సహకరించని వారిపై దాడులు

నియోజకవర్గంలో ఒక నియంత మాదిరి జక్కంపూడి రాజా వ్యవహరిస్తున్నారు. ఆయన ఆగడాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది విధుల్లో మితిమీరిన జోక్యం చేసుకుంటూ వారిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారు. బడుగు బలహీన వర్గాలు ఎవరైనా ప్రశ్నించినా, రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా వెంటనేవారి ఇళ్ల మీద పడి దాడులు చేయడం, అక్రమ కేసులు పెట్టి వేధించడం పరిపాటిగా మారింది. సూర్యకిరణ్ అనే ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జక్కంపూడి రాజా అక్రమాలకు సహకరించక పోవడంతో రాజమండ్రి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌కి పిలిపించి ఉన్నతాధికారుల సమక్షంలోనే భౌతికదాడులకు పాల్పడ్డారు. ఈ దాడిపై సూర్యకిరణ్‌తో పాటు 20మంది ఇరిగేషన్ ఇంజనీర్లు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు లేవు.

### ఏజెంట్లతో దోపిడీ

తన బంధువులు, బినామీలతో రాజానగరం అక్రమాల రాజా తన ఇష్టానుసారం అక్రమార్జనకు పాల్పడుతున్నాడు.

### జక్కంపూడి గణేష్(తమ్ముడు):

సెటిల్ మెంట్లు నిర్వహించడం, ఖాళీగా ఉన్న విలువైన భూముల వివరాలను సేకరించి అధికారులను భయభ్రాంతులకు గురిచేసి నకిలీ డాక్యుమెంట్లతో భూములను స్వాధీనం చేసుకుంటున్నాడు.క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తూ యువత జీవితాలను నాశనం చేస్తున్నాడు. రాజానగరం, గాడాల, పాలిచెర్ల ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించడం కోసం మూడు భవనాలు తీసుకున్నారంటే ఈ మాఫియా ఏవిధంగా సాగుతుందో అర్థమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్ మాఫియాకు ఐకాన్ అయిన మాజీ మంత్రి అనిల్ శిష్యుడు జక్కంపూడి గణేష్. ఇక్కడి నుంచే ముంబై, బెంగుళూరు ముఠాలతో మాట్లాడి బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తుంటాడు. ఈ మాఫియాపై పోలీసులు కన్నెత్తి చూడడానికి కూడా భయపడతారు.

### దూలం పెద్ద, దూలం చిన్న

జక్కంపూడి రాజా సంపాదనకు వీళ్లు బినామీలు. రియల్ ఎస్టేట్, ఇసుక దందాను దగ్గరుండి చేసేది వీరిద్దరే. ట్రాక్టర్‌కు రూ.3 వేలు, లారీకి రూ.20 వేల చొప్పున వసూలు చేసి ఆ డబ్బులతో భూములు కొనుగోలు చేయడం వీరి బాధ్యత.

### జక్కంపూడి జగపతి

జక్కంపూడి లారీ సర్వీస్ అని పెట్టి 60కి పైగా లారీలను నడుపుతుంటాడు. ఇవన్నీ అక్రమ సంపాదనతో కొన్నవే. నియోజకవర్గంలో జరిగే ఇసుక, మట్టి దందాలకు ఈ లారీలనే ఉపయోగిస్తారు. నిబంధనలకు విరుద్ధంగా రాకపోకలు నిర్వహిస్తున్న ఈ వాహనాలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడానికి సాహసించరు.

### శ్రీహరి వాసవి రియల్ ఎస్టేట్

జక్కంపూడి రాజా బినామీ సంస్థ ఇది. గాడాల గ్రామంలో 46ఎకరాలు,పాలిచర్లలో 100ఎకరాలు, రాజానగరంలో 30 ఎకరాలు, రాజమండ్రి ఎయిర్ పోర్టు విస్తరణ ప్రాజెక్టు వద్ద 72ఎకరాలలో వెంచర్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. వీటికి ప్రభుత్వ సొమ్ముతోనే రహదారులు నిర్మించి మౌలిక సదుపాయాలు సైతం అభివృద్ధి చేశారు. నియోజకవర్గంలో అనేక గ్రామాలు తాగునీరు లేక ఇబ్బంది పడుతుంటే పట్టించుకోని జక్కంపూడి రాజా తన రియల్‌ఎస్టేట్ వెంచర్లకు మాత్రం ఆగమేఘాల మీద ప్రత్యేక పైప్‌లైన్ వేసి 24గంటలు తాగునీటి సదుపాయం ఉండేలా చూస్తారు. నియోజకవర్గంలో ఎవరైనా వెంచర్‌వేయాలంటే జక్కంపూడి గ్యాంగ్‌ను కలిసి పైసలు ముట్టచెప్పిన తర్వాతే అనుమతులువస్తాయి. లేకుంటే సాయంత్రం కల్లా రెవెన్యూ అధికారులను పంపించి అక్రమ కేసులతో వేధింపులకు గురిచేయడం జరుగుతోంది.

### ఊరికో ప్యాలెస్

అవినీతి సంపాదనతో పలుచోట్ల విలాసవంతమైన భవనాలను జక్కంపూడి రాజా నిర్మించారు. శ్రీరాంపురం, దివాన్ చెరువు, రాజానగరం, సీతానగరం, రాజమండ్రితోపాటు హైదరాబాద్, బెంగుళూరుల్లో కూడా 12 అత్యాధునిక సదుపాయాలతో భవంతులు నిర్మించడం జరిగింది. వీటి నిర్వహణ కోసం అయ్యే వ్యయం మొత్తం నియోజకవర్గంలోని ఒక బడా కాంట్రాక్టర్‌కు అప్పగించారు. పప్పు, ఉప్పు నుంచి సెక్యూరిటీ వారికి వేతనాలు చెల్లింపు వరకు అంతటినీ అతనే భరించాల్సి ఉంటుంది.

### పేదల పేరుతో దోపిడీ

పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ఎమ్మెల్యేలందరూ తక్కువ మొత్తానికి భూములు కొని వాటిని ఎక్కువ ధరకు తిరిగి ప్రభుత్వానికి అమ్మడం లేదా రైతుల నుంచి కమిషన్లు తీసుకోవడం వంటి దందా చేస్తారు. కానీ జక్కంపూడి రాజా మాత్రం ఏకంగా అటవీ భూములకు కూడా పట్టాలు సృష్టించి వాటిని తిరిగి ప్రభుత్వానికి అమ్మి నయా దందాకు పాల్పడ్డారు. రాజానగరం, బూరుగుపూడి, కోరుకొండ మండలాల్లోని అవ భూములను అన్యాక్రాంతం చేశారు.ఒక్కో ఎకరా రూ.15లక్షలు కూడా ఉండదు. కానీ అవినీతి రాజా చక్రం తిప్పి రూ.60 లక్షల వరకు పరిహారం పొందేలా చేశారు. జల్లి కాలువకు అతి సమీపంలో ఉండే ఈ ప్రాంతం గోదావరి వరదలకు మునిగిపోయే ప్రమాదం ఉన్నప్పటికీ అవినీతి రాజాకు అదేమీ అడ్డు కాదు. ఒక్క ఇళ్ల స్థలాల్లోనే రూ.270 కోట్లకు పైగా సొమ్ములు వెనకేశారని స్థానికుల అంచనా.

ఇళ్లస్థలాలను పేదలకు అప్పగించడంలోను చేతివాటం ప్రదర్శించారు. ఒక్కో లబ్ధిదారు నుంచి రూ.50 వేలకు పైగా తన అనుచరగణం వసూలు చేసి జక్కంపూడికి సమర్పించారని విశ్వసనీయ సమాచారం.

భూముల లెవలింగ్‌లో కూడా అవినీతి రాజా భారీ ఎత్తున గద్దకొట్టుడు కొట్టారు. లెవలింగ్ పేరుతో సమీపంలోని కొండలు, చెరువులను తవ్వి ఆ భూమిని ఇతర అవసరాలకు దారి మళ్లించారు. ఇప్పటికీ పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలు కొద్దిపాటి వర్షానికే నీట మునుగుతున్నాయి.

### అమ్మకానికి కొండలు

ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ కొండలను సైతం రూ.20 కోట్లకు అమ్మకానికి పెట్టిన అనకొండ జక్కంపూడి రాజా. కొండగుంటూరు, యెర్రబాలెంతోపాటు రాజానగరంలోని పలు కొండలను గ్రావెల్ మాఫియాకు అప్పగించారు. చెరువులు, అసైన్డ్ భూముల్లో కూడా ఇష్టానుసారంగా అక్రమ మైనింగ్ జరుపుతూ సహజ వనరులను మింగేస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులను సైతం బెదిరించి ఈ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఈ ఆగడాలకు వత్తాసు పలకలేక నాలుగేళ్లలో 14 మంది ఎమ్మార్వోలు నియోజకవర్గం నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు.సామాన్యుడికి ట్రాక్టర్ మట్టి కావాలంటే వైసీపీ నేతలకు జక్కంపూడి ట్యాక్స్ చెల్లించిన తర్వాతే మట్టి అందుతుంది. లేదంటే కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తారు. రోడ్ల నిర్మాణం పేరుతో రాజానగరం నియోజకవర్గంలోని చెరువుల్లో మట్టిని, కొండలను దోపిడీ చేసేస్తున్నారు.

### ఇసుక దోపిడీ

ఇసుక నుంచి తైలం తీస్తారో లేదో గానీ జక్కంపూడి రాజా మాత్రం నాలుగేళ్లలో అక్రమ ఇసుక వ్యాపారం ద్వారా రూ.100కోట్లకు పైగా కొల్లగొట్టారు. రాజానగరంతోపాటు సరిహద్దు ప్రాంతాల్లో భవన నిర్మాణ కార్యక్రమాలు అధికం కావడంతో ఇసుక వాడకం పెరిగింది. దీన్ని ఆసరాగా చేసుకుని నియోజకవర్గంలోని క్వారీలన్నింటినీ తన ఆధీనంలోకి తీసుకుని నాలుగేళ్ల నుంచి శాసిస్తున్నారు. పర్యావరణ అనుమతులు ఒకచోట తీసుకుని మైనింగ్ మాత్రం మరోచోట చేస్తుంటారు. నదీగర్భంలో ఇష్టానుసారంగా మైనింగ్ చేస్తూ పెద్ద ఎత్తున గుంటలు పడడంతో ప్రమాదాలు వాటిల్లి 10మంది అమాయకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. నాలుగేళ్లలో రాజానగరంలో రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్లను వేసింది లేదు.. కానీ అక్రమ ఇసుక తవ్వకాలకు ఇబ్బంది లేకుండా గోదావరిలో ఇసుక లారీలు దిగడానికి ప్రభుత్వ నిధులతో రహదారి నిర్మించారు. కాటవరం ఇసుక ర్యాంప్ నుంచే రూ.10 కోట్లకు పైగా ఆదాయం నెలకు ఆర్జిస్తున్నారు. ఇలాంటివి 10కి పైగా ఉన్నాయి.

జక్కంపూడి రాజా ఇసుక దోపిడీని ప్రశ్నించినందుకు దళితులపై దాడులుచేయడం, శిరోముండనాలు చేయడం వంటి ఘటనలు ఎన్నో చోటు చేసుకున్నాయి.

(మిగతా వివరాలు 8వ పేజీలో)

చైతన్యరథం

## వివేకా హత్యకు తెలుగుదేశం నాయకులను బాధ్యులను చేయాలని

# భారతి, ఇతరుల ఒత్తిడి

అమరావతి(చైతన్యరథం): వైఎస్ వివేకానందా రెడ్డి దారుణ హత్యను 'జగనాసుర రక్త చరిత్ర'గా చిత్రీక రించాలని ఆనాడు జగన్‌రెడ్డి ఆయన అనుచరగణం చేసిన దుష్టప్రయత్నాలకు సాక్షిగా వివేకా కుమార్తె డాక్టర్ సునీత సంచలన నిజాలను వెల్లడించారు. ఈ కేసు పరిశోధన చేస్తున్న సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలం లో పలుకీలక విషయాలను సునీత బట్టబయలు చేశా రు. ఈ వాంగ్మూలాన్ని ఇటీవల సీబీఐ ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక కోర్టుకు సమర్పించింది.



వివేకా హత్యకేసుకు సంబంధించి తాజాగా ప్రత్యే క కోర్టులో సీబీఐ దాఖలు చేసిన రెండవ అదనపు ఛార్జీషీట్‌లో వెల్లడించిన విషయాలపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి నిన్న పార్టీ కేంద్ర కార్యా లయంలో పత్రికా సమావేశంలో వివరించారు. ఈ తాజా వాంగ్మూలాలతో వివేకా హత్యలో జగన్ దంప తుల పాత్రకు సంబంధించి త్వరలోనే అసలు విష యాలు బయటకు వస్తాయని ఆయన అన్నారు.

### తన వాంగ్మూలంలో డాక్టర్ సునీత వెల్లడించిన కీలక విషయాలు :

"వివేకా హత్య జరిగిన వారం రోజులకు (2019, మార్చి 22) ఇంటికి వచ్చి కలుస్తానంటూ వైఎస్ భారతి ఫోన్ చేశారు. నేను కడప, సైబరాబాద్ కమిషనరేట్ లకు వెళ్లాల్సి ఉందని చెప్పినా... ఎక్కువ సమయం తీసుకోనంటూ భారతి ఇంటికి వచ్చారు. అవిడతో పాటు విజయమ్మ, వైఎస్ అనిల్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి రావడంతో అశ్చర్యపోయాను. లిఫ్ట్ వద్దే నిలబడి వైఎస్ భారతి తో మాట్లాడా. ఆవిడ చాలా అందోళనగా కనిపించారు. నాన్న మరణించక తొలిసారి వచ్చినందున బాధతో ఉన్నారని అనుకున్నా. ఇకపై ఏంచేసినా సజ్జల రామకృష్ణారెడ్డితో టచ్‌లో ఉండాలని భారతి చెప్పారు. మీడియాతో మాట్లాడాలని సజ్జల చెప్పగా... అదికొంత ఇబ్బందిగా అనిపించి వీడియో చేసి పంపించా. వీడియో కాదు... వివేకా హత్య అంశానికి ముగింపు పలికేలా ప్రెస్‌మీట్ పెట్టాలని... ఆ మేరకు జగనన్నతో పాటు అవినాష్ పేరు కూడా ప్రస్తావించాలని సజ్జల సలహా ఇచ్చారు. అవినాష్ పేరు ప్రస్తావించడంపై కొంత సంకోచించా. ఆయన అభ్యర్థిత్వాన్ని మానాన్న కోరుకోలేదని నాకు తెలుసు. రెండు కుంటుంబాల మధ్య దశాబ్దాలుగా విబేధాలు ఉన్నాయి. సజ్జల సూచన మేరకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడా.

పొరపాటు జరిగిందని తెలుసుకానీ, క్రిమినల్ మైండ్ ఎలా పనిచేస్తోందో అర్థం చేసుకోలేకపోయా. జగనన్నను సీఎంగా చూడాలని నాన్న చాలా కష్టపడ్డా రు. ఎవరో చేసిన పొరపాటు వల్ల జగన్ నష్ట పోవాలా? అని అలోచించా."

"మార్చురీ బయట ఉన్నప్పుడు ఓఫిర్యాదు రాసుకొచ్చి సంతకం చేయమన్నారు. అందులో బీటెక్ రవి, ఇతర టీడీపీ నేతలపై ఆరోపణలు ఉన్నాయి. వివేకా ఎన్నికల ప్రచారం చేస్తారని, టీడీపీ నేతలు భయపడ్డా రని... అది మనసులో పెట్టుకొని వారే ఈ నేరానికి పాల్పడ్డారని అవినాష్ నాతో అన్నారు. ఆ ఫిర్యాదుపై నేను సంతకం చేయలేదు."

వివేకా హత్య కేసు కీలక వాంగ్మూలాలతో నిజాన్ని తేల్చే వైపు ముందుకు సాగుతున్నా..ఈ కేసులో సీబీఐ చేతులెత్తేసిందని జగన్ అక్రమ మానస పత్రిక 'సాక్షి ' అసత్యాలు ప్రచారం చేయడంపై జీవీ రెడ్డి తీవ్ర ఆగ్ర హం వ్యక్తంచేశారు. బాబాయి హత్యవార్త వివేకా కుటుంబ సభ్యులకంటే ముందుగానే తెలిసినా జగన్‌రెడ్డి.మ్యానిఫెస్టో మీటింగ్ నింపాదిగా కొనసాగించడం విడ్డూరం కాదా? అని ప్రశ్నించారు. హత్యకేసు విచారణపై అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు వెసిన సిట్‌ను నీరుగార్చడం, సీబీఐ అధికారులను బెదిరించడం, వారిపై తప్పుడు కేసులు పెట్టడం, పోలీసులతో వారి విధినిర్వహణను అడ్డుకోవడం జగన్ నిజస్వరూ పాన్ని వెల్లడిస్తుందని జీవీ రెడ్డి వ్యాఖ్యానించారు.

# జక్కంపూడి వసూళ్ల రాజ్యం... రాజానగరం

(7వ పేజీ తరువాయి)

నదీగర్భాన్ని కొల్లగొట్టి కడుపు నింపుకుంటూ కోట్లు గడిస్తున్నా ఇసుక మాఫియా ఆగడాలపై సాక్ష్యాధారాలతో సహా అనేక ఫిర్యాదులు అందించి నా ఎటువంటి చర్యలు లేవు.

### గ్రావెల్ దోపిడీ

రాజమండ్రీ విమానాశ్రయం సమీపంలోని 36 ఎకరాల నాచిన చెరువులో 60 అడుగుల లోతులో గ్రావెల్ తవ్వకాలు నిర్వహించారు. కోరుకొండ మం డలం, గాదాడ గ్రామంలో 18 ఎకరాల భూముల్లో క్వారీ నిర్వహిస్తున్నారు. పురుషోత్తమ పట్నం ప్రాజె క్టు కోసం సేకరించిన భూముల్లో కూడా తవ్వకాలు నిర్వహించడం జరిగింది.

### ఉపాధి పనుల్లోనూ అదే అవినీతి

కేంద్ర ప్రభుత్వం 90శాతం నిధులు అందజేసే జాతీయ ఉపాధిహామీ పథకం అవినీతి రాజాకు వరంలా మారింది. లబ్ధిదారులకు చెందాల్సిన నగదు నేతలు జక్కంపూడి రాజా జేబుల్లో నింపుకున్నారు. అవెన్యూ ప్లాంటేషన్, మరుగుదొడ్ల నిర్మాణం, కంపోస్టు యార్డు(నాడెప్)ల నిర్మాణం, డంపింగ్ యార్డులు, పంట కుంటలకు సంబంధించి కూలీలకు బదులుగా యంత్రాలతో చేయించి బినామీ మస్టర్లతో మెక్కేశారు. సప్లయ్‌దారుడు పేరుతో కాంట్రాక్టర్ల అవతారమెత్తి, మరుగుదొడ్లు, నాడెప్‌లు పలుచోట్ల నిర్మించ కుండానే నగదు స్వాహా చేశారు.

చెరువు కట్టల అభివృద్ధి పేరుతో తూతూమంత్రంగా పనులు చేయడంతో కొద్దిపాటి వర్షానికే అవి దెబ్బతిన్నాయి. చెక్‌డ్యాంల పేరుతో జరిగిన అవినీతిలో రాజా చేసిన దోపిడీ అంతాఇంతా కాదు. నిబంధనలు పూర్తిగా గాలికొదిలేసి తూతూమంత్రంగా పనులుచేసి అధికారులపై జక్కంపూడి ఒత్తిడి తెచ్చి ఎం బుక్‌లు రికార్డ్ చేయించుకుని నిధులు మింగేశారు. ఈ పనుల్లో చాలావరకు ఏడాది గడవకముందే నాణ్యతా లోపం బయటపడింది. సాధారణంగా వర్షాలు పడితే వంకల ద్వారా వాలు ప్రాంతాలకు నీరు చేరుకుంటుంది. కానీ ఆ వంకలనే ఆదాయ వనరులుగా మార్చుకుని పూడికతీత పనుల పేరుతో భారీ దోపిడీకి పాల్పడ్డారు.

ఈ విధంగా రాజానగరం నియోజకవర్గ స్థాయిలో దోపిడీ చక్రవర్తిగా అవతరించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అధినేత జగన్‌రెడ్డినే మించిపోయి ప్రజా కంటకుడిగా మారారు. ఈరాజా పీడ నుంచి విముక్తి కోసం ప్రజలు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.

# అసలు పరువు నష్టం కేసు జగన్‌పై వెయ్యాలి

### ట్వీట్టర్‌లో మండిపడ్డ మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు



అమరావతి:జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై ప్రభుత్వం పరువునష్టం కేసు వేయడాన్ని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తప్పుబట్టారు. పవన్‌పై పరువు నష్టం కేసు వేయడానికి మీ పరువుకు నష్టంవాటిల్లే దారుణమైన వ్యాఖ్యలు ఏం చేశారు జగన్‌రెడ్డీ అని శనివారం ట్విట్టర్ వేదికగా గంటా ప్రశ్నించారు. గడిచిన నలుగున్నరేళ్లలో ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు మీరు ఏమిపరువు మిగిల్చారో చెప్పండి జగన్‌గారు..? రాజధాని ఏదో చెప్పుకోలేక, పరిశ్రమలు లేక ఉద్యోగాల కోసం పరాయి రాష్ట్రాలకు వెళుతున్న దుస్థితికి తీసుకొచ్చినందుకు రాష్ట్ర ప్రజలు అవమానంతో మీ మీద పరువు నష్టం కేసు వెయ్యాలి. ప్రత్యేక హోదా తెస్తామని గొప్పలు చెప్పి ఢిల్లీకి వెళ్లి తలదించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజలను వంచనకు గురి చేసినందుకు మీ మీద ఆంధ్రప్రదేశ్ ప్రజలు వెయ్యాలి పరువు నష్టం కేసు.అధికారంలోకి వచ్చిన వెంటనే సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి ఇప్పుడు మద్యం అమ్మకాలు పెంచి.. దాని ద్వారా వచ్చే 25 సంవత్సరాల ఆదాయాన్ని బ్యాంకులకు తాకట్టు పెట్టి 25వేల కోట్ల రూపాయలు అప్పుగాతెచ్చుకున్నారు.మీ మాటలు నమ్మి దగా పడ్డ తెలుగింటి ఆడపడుచులు వెయ్యాలి మీ మీద పరువునష్టం కేసు.62ఏళ్ళుగా మచ్చలేని చరిత్రకలిగిన మార్గదర్శి అంతాచట్టబద్ధమని కోర్టు తీర్పునిచ్చి మీకు మొట్టికాయలు వేసింది.. మీ రాజకీయ కక్షతో వేధింపులకు గురైన మార్గదర్శి ఖాతాదారులు వెయ్యాలి మీద పరువు నష్టం కేసు. అధికారంలోకి వచ్చినవెంటనే పెన్షన్ రూ.3వేలకు పెంచుతామని చెప్పిన మీమాటలకు మోసపోయిన అవ్వ, తాతలు, మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పోగొట్టుకుని ఇబ్బందులు పడుతున్న అవ్వ, తాతలువెయ్యాలి మీమీద పరువు నష్టం కేసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఒక డీఎస్సీ నోటిఫికేషన్ కానీ.. ఒక ఏపీపీ ఎస్సీ నోటిఫికేషన్ కానీ,ఒక పోలీస్ రిక్రూట్‌మెంట్ లేకపోవటంతో ఆశతో ఎదురుచూపులు చూస్తూ మోసపోయిన నిరుద్యోగులు వేయాలి పరువు నష్టం దావా అని గంటా శ్రీనివాసరావు ట్వీట్ చేశారు.

సంపాదకీయం

చైతన్యరథం

# జగన్ గళ కాలుష్యం దుర్గంధ భూయిష్టం!


జుగుప్సే ఆదర్శంగా పెల్లుబుకుతున్న జగన్ రెడ్డి గళ కాలుష్యం రోజు,రోజుకు దుర్గంధ భూయిష్ట మై అందరికి రోత పుట్టిస్తుంది. వివేచన లేని వ్యాఖ్యలు, కక్ష పూరిత విధానాలతో పాలన భ్రష్టు పట్టించి ఆంధ్రప్రదేశ్ పరువు గంగ పాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా అత్యున్నత స్థానంలో వుండి సభ్యత, సంస్కారాలకు తిలోదకాలు ఇవ్వడానికి వెనకాడటం లేదు. చికిత్సకు లొంగని విద్వేష వ్యాధి తో భాధ పడుతున్న జగన్ రెడ్డి అశ్లీల, అసభ్య ఉపన్యాసాలతో ప్రజాస్వామ్య ప్రమాణాలను పాతరేస్తున్నారు. వికృత రాజకీయాలతో రాష్ట్ర భవిష్యత్‌ను మింగేస్తున్నారు. జగన్ పాలనలో సంస్కారాన్ని సమాధుల్లో.మర్యాద,మానవత్వాలను పాతాళంలో చూడాల్సి వస్తుంది. నైతిక విలువలు దిగజారి దిక్కులేనివి అయ్యాయి.చికిత్సకు లొంగని ఈర్ష్య, ద్వేషాల వ్యాధితో బాధపడుతున్న జగన్ రెడ్డి ఏడుపదులు దాటిన దేశంలో, రాష్ట్రంలో అత్యంత సీనియర్ రాజకీయ నాయకుడు చంద్రబాబుపై నీచ, నికృష్ట వ్యాఖ్యలు చెయ్యడం అత్యంత దారుణం. తిరుపతి జిల్లా వెంకటగిరిలో నేతన్న నేస్తం బటన్ నొక్కుడు సభను రాజకీయ దూషణలు, వ్యక్తిత్వ హననానికి వేదికగా మార్చడం దుర్మార్గం. నాలుగేళ్ళుగా చేనేత కార్మికులకు తాను ఏం చేసానో, వారిని ఏ విధంగా అదుకొన్నారో చెప్పాలిసిన జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్, బాలకృష్ణపై ఇష్టాను సారం నీచాతి నీచంగా వ్యక్తిగత విమర్శలు చెయ్యడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. దౌర్భాగ్యుడైన బావమరిది అంటూ బాలకృష్ణను నిందించడం జగన్ కురస రాజకీయానికి అద్దం పడుతుంది. ఒకరి తర్వాత మరొకరిని లోబరుచుకుని పెళ్లి చేసుకుని వాడుకుని వదిలిపెట్టే దత్తపుత్రుడని పవన్ కల్యాణ్‌ను విమర్శించారు. బాలకృష్ణ నిర్వహించిన టాక్ షోలో చంద్రబాబు చేసిన సరదా వ్యాఖ్యలను కూడా అసందర్భంగా ప్రస్తావించి విషం కక్కడం దారుణం. చంద్రబాబు, లోకేశ్ వలంటీర్లను ఉద్దేశించి ఎటువంటి విమర్శలు చేయలేదు వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామన్నారు. వలంటీర్లు రాజకీయాలకు దూరంగా వుండాలని మాత్రమే అన్నారు. అయినా వీళ్లు వలంటీర్లను విమర్శించేది అంటూ అబద్ధాలతో ఆక్రోశం వెళ్లగక్కడం అంటే జగన్ రెడ్డి ఎంత ఫ్రస్టేషన్ లో వున్నాడో అర్థం అవుతుంది. చంద్రబాబు, అయన దత్త పుత్రుడు, సొంత పుత్రుడు, బావమరిది కేరెక్టర్లు ఎలాంటివో కూడా వారికి బాగా తెలుసు అని విమర్శించారు.నిజమే ఎవరి క్యారెక్టర్లు ఎలాటివో, జగన్ రెడ్డి కుటుంభ చరిత్ర ఎటువంటిదో వివేకా హత్య కేసు విచారణ సందర్భంగా సీబీఐ మీ కుటుంభ కధనాన్ని బయట పెట్టింది, మీరా ఇతరుల క్యారెక్టర్ల గురించి చెప్పేది జగన్ రెడ్డి? అవినీతి పరులను దీప స్తంభాలకు ఉరితీయాలని తీవ్రంగా స్పందించిన సుప్రీం కోర్టు చట్టబద్ధంగా అలా ఆదేసించె అవకాశం లేకపోయింది అంటూ కొన్నేళ్ళ క్రితం వ్యాఖ్యానించిన విషయం అందరికి తెలిసిందే. అదే చైనా జాతీయుడుగా జగన్ రెడ్డి ఇంత దోపిడీకి పాల్పడి ఉంటే అక్కడ నిర్ధాక్షిణ్యంగా మరణ శిక్ష అమలు చేసేవారు. మరే ఇతర ప్రజాస్వామ్య దేశంలో అయితే జగన్ రెడ్డి బతుకు శంకరగిరి మాన్యాలు పట్టేది. అటువంటి జగన్ రెడ్డి ఇతరుల క్యారెక్టర్ గురుంచి మాట్లాడం సిగ్గుచేటు.మంది సొమ్ముతో ధనమేటలు వేసుకొని,వ్యాపార సామ్రాజ్యాలు నిర్మించుకొన్న పెద్దమనిషి ఇతరుల క్యారెక్టర్ గురించి మాట్లాడటం చూసి జనం నవ్వుకొంటున్నారు. చేతకాని పాలనపై ప్రజాగ్రహం వెల్లువెత్తడంతో సహనం కోల్పోయి అసహనంతో ప్రతిపక్ష నాయకుడుపై పిచ్చి కూతలతో చిందులు తొక్కుతున్నారు. తన అధికారానికి అంతిమ ఘడియలు సమీపించడాన్ని తట్టుకోలేక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుపై అక్కసు, ఆక్రందన, ఆక్రోశం వెళ్లగక్కుతూ ఆర్తనాదాలు చేస్తున్నారు. బటన్ నొక్కుడు సభల్లో ఆయన ప్రసంగాల ధోరణి గమనిస్తే అర్థం అవుతుంది. ఆయన పిచ్చి పీక్స్‌కు చేరింది. జగన్ రెడ్డిలో నిరాశా నిస్పృహలు పరాకాష్ఠకు చేరాయి.చంద్రబాబు, పవన్ కళ్యాణ్,లోకేష్, మీడియాపై ఆయన నోరు పారేసుకోవడం ఆయన అజ్ఞానానికి, అహంకారానికి నిదర్శనం. ప్రతి పక్షాల పొత్తులపై పదే, పదే ఏడవడం అంటే ఓటమి భయంతో వణికి పోతున్నారో అర్థం అవుతుంది.తాము ఏంతో చేశామని,ప్రజలంతా తమ వైపే వున్నారని గప్పాలు కొడుతున్న జగన్ రెడ్డికి రాష్ట్రంలో విపక్షాలు ఒక్కటై పొత్తు పెట్టుకొంటే మాత్రం మీ కెందుకు అంత భయం. నిరాశ, నిస్పృహలు మనస్సులో అలుము కొన్నప్పుడు ఎవరికైనా వారి నిజ స్వరూపం బయటకు వస్తుంది. ఆ విధంగానే ఇప్పుడు జగన్ రెడ్డి నిజ రూపం కూడా బయటకు రావడంతో సహనం కోల్పోయి పిచ్చి పట్టి మాట్లాడుతున్నారు. నాలుగేళ్లుగా రాష్ట్రానికి,ప్రజలకి ఎం చేసానో చెప్పుకోలేని దౌర్భాగ్య ముఖ్యమంత్రి. ఎంతసేపు ఎక్కడికి వెళ్లినా పవన్ కళ్యాణ్ నాలుగు పెళ్లిళ్లు గురించి,చంద్రబాబు వయస్సు గురించి మాట్లాడటం తప్ప మరేమి చెప్పుకోవడానికిలేదు జగన్ రెడ్డికి. మాటి,మాటికీ పవన్ కళ్యాణ్ నాలుగు పెళ్లిళ్ల గురించి మాట్లాడుతున్న జగన్ రెడ్డి తన కుటుంబంలో వారికి ఒకటికి మించి జరిగిన పెళ్లిళ్ల గురించి ఎం సమాధానం చెబుతారు? మీరు ఎటువంటి తప్పులు చేసినా పవిత్రులా? అధికారులు రాసిచ్చిన అబద్దాలు కూడా స్పష్టంగా పలకలేని ముఖ్యమంత్రి ఇతరులపై విమర్సలు చెయ్యడం సిగ్గుచేటు. వెంకటగిరి నేతన్న నేస్తం సభలో ప్రభుత్వం గతంలో ఎవ్వరు చెయ్యని విధంగా మంచి పనులు చేస్తుందని గొప్పలు చెప్పారు జగన్ రెడ్డి. మరి మీరు అంత మంచి పనులు చేస్తే బటన్ నొక్కుడు బహిరంగ సభల్లో మీరు నోరు తెరవగానే జనం గోడలు దూకి ఎందుకు పారిపోతున్నారు?మీ సభలకు తీసుకు వస్తున్న జనం మధ్యలో వెళ్లిపోకుండా పోలీసులను కాపలా పెట్టుకోని గేట్లకు తాళాలు వేసుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వస్తుంది? మీ సభలకు డ్వాక్రా సంఘాల మహిళలను,పింఛను దారులను బెదిరించి ఎందుకు తీసుకు రావాల్సివస్తుంది?ప్రజలకు మంచి పనులు చేస్తున్న ప్రభుత్వం అని చెప్పుకొంటున్న జగన్మోహన్ రెడ్డి ఆ మంచి పనులు అంటే ఏమిటోఒక్కటి చెప్పగలరా? రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి ప్రభుత్వ సంపద అయిన గనులను, ఇతర సహజ వనరులను చేజిక్కించుకుని జేబులు నింపుకోవడం గొప్ప పాలన ఎలా అవుతుంది? మీది గొప్ప పాలన అయితే అవినీతి,అరాచకం పై కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా చేసిన ఆరోపణలపై జగన్ రెడ్డి ఎందుకు సమాధానం చెప్పగలరా? మీరు మంచి పనులు చేస్తే ముఖ్యంమంత్రిగా జనంలోకి పోవాలంటే కిలోమీటర్లు కొద్దీ బారికేడ్లు నిర్మించుకొని, పరదాలు కట్టుకొని ఎందుకు ప్రజల్లోకి పోవాల్సివస్తుంది? వేలమంది పోలీసులను నియమించుకొని ఎందుకు వెళ్లాల్సి వస్తుంది? మీ పర్యటన వున్నచోట్ల రెండు రోజులు ముందే షాపులు ఎందుకు మూయిస్తున్నారు? జగన్ రెడ్డి నాలుగేళ్ల ఏలుబడిలో ఇదమిద్ధంగా ప్రజలను ఉద్ధరించింది ఏమీలేక జనం దృష్టి మళ్లించేందుకు వికృత రాజకీయాలు చేస్తున్నారు.చేతకాని పరిపాలనతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన పాపం నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు నిత్యం చంద్రబాబు,లోకేష్,పవన్ కళ్యాణ్ పై కాలకూట విషం చిమ్ముతున్నారు. ఏది ఏమైనా నీతి లేని,చదువులేని,సభ్యత,సంస్కారం లేని ప్రబుద్ధుడు మహానాయకుడై వెలిగిపోతూ అధర్మమే ధర్మంగా పాలన సాగిస్తున్నారు.వివేచన లేని వ్యాఖ్యలు, కక్ష పూరిత విధానాలతో పాలన భ్రష్టు పట్టించి ఆంధ్రప్రదేశ్ పరువు గంగ పాలు చేస్తున్నారు.

## షర్మిలకు జగన్ రెడ్డి నుంచి ప్రాణహాని ఉంది : బుద్దా వెంకన్న

**- నేను టీడీపీ నేతగా ఈ వ్యాఖ్యలు చేయడం లేదు**

**- వ్యక్తిగతంగా మాట్లాడుతున్నా.. షర్మిలకు భద్రత కల్పించాలని కేంద్రహోంమంత్రికి లేఖరాస్తా**

విజయవాడ (చైతన్యరథం): వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ అవినాశ్ రెడ్డిల నుండి ప్రాణహాని ఉందని తెలుగుదేశం పార్టీ నేత బుద్ధా వెంకన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సాక్ష్యం చెప్పిన షర్మిలకు కేంద్ర ప్రభుత్వం వెంటనే వై కేటగిరీ భద్రతను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసులో షర్మిల దర్యాప్తు సంస్థల ముందు చెప్పినవన్నీ వాస్తవాలే అన్నారు. షర్మిల తనకు తెలిసినవి మాత్రమే సీబీఐతో చెప్పింది. అమెకు తెలియని అనేక విషయాలు వివేకా మర్డర్ వెనుక దాగి ఉన్నాయన్నారు. వివేకానందరెడ్డి హత్యవల్ల అయనకుటుంబం ఎంతనష్టపోయిందో, దానికంటే ఎక్కువగా తెలుగుదేశంపార్టీ, రాష్ట్ర ప్రజలు నష్టపోయారని వెంకన్న అవేదన వ్యక్తం చేశారు. వివేకాను చంపించి, ఆ నేరాన్ని టీడీపీ పైకి నెట్టి జగన్ ఎన్నికల్లో గెలిచడని, షర్మిలకు జగన్‌తో ప్రాణహాని ఉందన్నారు. వివేకానందరెడ్డి హత్యకేసుకు సంబంధించి ఆమె సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలమే అమె ప్రాణాలమీదకు తీసుకొచ్చిం దన్నారు. తక్షణమే కేంద్రప్రభుత్వం షర్మిలకు వై కేటగిరీ భద్రత కల్పించాలని, అమెకు భద్రత కల్పిస్తే... వివేకా హత్య కేసులో మరిన్ని వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. ఈ కేసులో చాలామంది బయటకొచ్చి నిజాలు చెప్పడానికి భయదుతు న్నారు. షర్మిలకు భద్రత కల్పిస్తే వారందరూ నోరు విప్పుతారు. జగన్ మనస్తత్వం అమెకు బాగా తెలుసు కాబట్టే, ఏపీలో పెట్టకుండా తెలంగాణలో పార్టీ పెట్టింది. భయపడకుండా వాస్తవాలు



చెప్పినందుకు షర్మిలను అభినందిస్తున్నా... నేను తెలుగుదేశంపార్టీ నేతగా ఈ వ్యాఖ్యలు చేయడం లేదు. వ్యక్తిగతంగా మాట్లాడుతున్నా.. షర్మిలకు భద్రత కల్పించాలని కేంద్రహోంమంత్రికి లేఖ రాస్తాను అని వెంకన్న వెల్లడించారు.

చైతన్యరథం

# వివేకా గొడ్డలిపోటు గురించి జగన్‌కు ముందే తెలుసు

**★ ఫ్రస్టేషన్‌లో మాట్లాడితే అబద్ధాలు నిజాలు కావు ★ జగన్‌పై మండిపడ్డ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**నెల్లూరు (చైతన్యరథం):** జనసేన అధినేత పవన్ కల్యాణ్ తప్పుచేసే కొంతమంది వాలంటీర్ల గురించి మాత్రమే మాట్లాడారని, కానీ ముఖ్యమంత్రి జగన్ వాలంటీర్లందరి పరువు తీసేశారని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం నెల్లూరులో మీడియాతో ఆయన మాట్లాడుతూ... జగన్ ఫ్రస్టేషన్‌లో ఉన్నట్లుగా అర్థమవుతోందన్నారు. అందుకే పవన్ చేసిన వ్యాఖ్యలపై రాద్ధాంతం చేశారని, పవన్ కల్యాణ్‌కు దమ్ముంటే సింగిల్‌గా పోటీ చేయాలని జగన్ సవాల్ విసురుతున్నారని, మరి ఆయన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి గతంలో దమ్ములేకపోవడం వల్లే పొత్తులు పెట్టుకున్నారా అని ప్రశ్నించారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్, నందమూరి బాలకృష్ణ, పవన్ కల్యాణ్ లను తిట్టడానికే జగన్ వెంకటగిరిలో బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ బహిరంగ సభలో పిల్లలు, మహిళలు, పెద్దలు ఉన్నారనే విషయాన్ని మరిచిపోయి మరీ ఇష్టారీతిగా మాట్లాడారని ధ్వజమెత్తారు. జగన్ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారన్నారు. నాటి గాంధీ నుండి నేటి నరేంద్రమోదీ వరకు అందరూ ప్రజల్లోనే తిరుగుతున్నారని, కానీ జగన్ మాత్రం ప్రాణభయంతో తిరుగుతున్నారన్నారు. వైఎస్ వివేకానందరెడ్డిని గొడ్డలితో నరుకుతున్నారని జగన్‌కు ముందే తెలుసునని ఆరోపించారు. వివేకా హత్యకు రాజకీయ కారణాలు ఏమిటి? అనే విషయాలు ఆయన చెల్లి షర్మిల స్వయంగా చెప్పారన్నారు. చంద్రబాబును ముసలోడు అనడంపై స్పందిస్తూ... రాజశేఖరరెడ్డి ఇప్పటి వరకు బతికుంటే ఆయనను కూడా ముసలోడు అని పిలిచేవాడివా అంటూ ప్రశ్నించారు. అశోకుడు చెట్లు నాటించెను.. జగన్ చెట్లు నరికించెను అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## ప్రభుత్వ కార్యక్రమంలో వ్యక్తిగత దూషణలు సంస్కారమా?

**- టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు**



**అమరావతి (చైతన్యరథం):** వాలంటీర్ వ్యవస్థ అమలులోకి వచ్చినప్పటి నుండి అందులో ఎన్నో లోపాలు బయటపడ్డాయి.. వాటిని ప్రజాస్వామ్యం లో ఎత్తిచూపడం సహజం.. అంత మాత్రాన సంస్కారం లేదని ప్రతిపక్ష నాయకులు, పత్రికలు, టీవీ చానళ్లను ముఖ్యమంత్రి దిగజారి విమర్శించ డం ఎంత మాత్రం సమంజసం కాదని టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు అన్నారు. రాష్ట్రంలో కొంతమంది వాలంటీర్లు అధికార పార్టీ అండతో అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటున్నట్లు పత్రికలు, టీవీల్లో వార్తలు వస్తున్నాయని శనివారం ఒక ప్రకటనలో చిరంజీవిరావు తెలిపారు. పదుల సంఖ్యలో మంత్రులు, ఎమ్మెల్యేలు, సలహాదా రులు, స్వయంగా విజయసాయిరెడ్డి కూడా వైకాపా కార్యకర్తలనే వాలంటీర్లుగా నియమి ంచామని గతంలో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా చిరంజీవి గుర్తుచేశారు. వాలం టీర్లు చేసిన కొన్ని అక్రమాలను పరిశీలిస్తే... ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ తరఫున అనర్హులను కూడా ఓటర్లుగా చేర్చారు. ఓటర్లను పోలింగ్ బూత్‌ల వరకు తీసుకురావడం, వైకాపా అభ్యర్థికి ఓటు వేయకపోతే పథకాలు కట్ చేస్తామని బెదిరించారు. స్థానిక ఎన్నికల సందర్భంగా వైకాపా తరుపున ఓటర్లకు డబ్బులు పంచారు. ప్రతిపక్ష పార్టీలకు అను కూలంగా ఉన్నవారి ఓట్లు తొలగించారు. కొంతమంది వాలంటీర్లు గంజాయి అక్రమ రవాణాలో కూడా పాలు పంచుకుంటు న్నారు. వ్యక్తిగత సమాచారం, కుటుంబ వ్యవహారాలకు చెందిన వివరాలు వాలంటీర్ల ద్వారా బయట వారికి చేరుస్తున్నా రని చిరంజీవిరావు వివరించారు. సంస్కారం గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతున్నా రంటూ... ప్రభుత్వ ఖజానా నుండి కోట్ల రూపాయిలను వాలంటీర్లకు గౌరవ వేతనాన్ని అందిస్తూ, వారిని వైకాపా పార్టీ సేవకు పార్టీ కార్యకర్తల్లా ఉపయోగించు కోవడం సంస్కార మా? దేశ, విదేశాల్లో అంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ పెంచిన, క్లిష్ట సమయంలో రాష్ట్రానికి కియా-కార్ల కంపెనీని, పరిశ్రమలను, పెట్టుబడులను తీసుకువచ్చిన, రాష్ట్రానికి సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడిని విధానాలపై కాకుండా, వ్యక్తిగతంగా విమర్శించడం సంస్కారమా? చంద్రబాబునాయుడు ఈ రోజుకి కూడా 18గంటలు కష్టపడుతున్నారు. ప్రస్తుతం అస్తవ్యస్తమైన అంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టాలని తపన పడుతున్నారు. ఆయనను ముసలాయన అంటే, యువకుడిగా చెప్పుకొనే జగన్ ఏమి చేస్తున్నారో చూస్తున్నాం..వచ్చిన కొద్దిమంది పెట్టుబడిదారులను, పరిశ్రమలను వెళ్లగొడు తున్నారు. చంద్రబాబునాయుడిని ముసలా యన అంటున్న ముఖ్యమంత్రి అదే నోటితో అదే వయస్సున్న నరేంద్రమోదీని అలా అనగలరా అని చిరంజీవిరావు ప్రశ్నించారు. జన సంద్రంగా మారుతున్న లోకేష్ పాదయాత్రలోని ప్రతి అడుగు తాడేపల్లి ప్యాలెస్ అధికార దర్పాన్ని, అక్రమాలను బట్టబయలు చేస్తోంది. లోకేష్‌కి వస్తున్న ప్రజాదారణను చూడలేక, ఓర్చుకోలేక ఏం మాట్లాడాలో తెలియక ఎప్పుడో విద్యార్థి దశలో ఉన్న ఫోటో పట్టుకొని వ్యక్తిగత విమర్శలకు దిగడం సంస్కారమా అని నిలదీశారు? జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను జుగుప్సాకరంగా వ్యక్తిగత అంశాలు, భార్యల విషయానికి పోయి విమర్శించడం సంస్కారమా? సీఎం జగన్ తనకు నచ్చని ప్రత్యర్థి నాయకులు, ప్రతిపక్ష పార్టీలు, పత్రికలు, టీవీ ఛానళ్లపై విమర్శలు చేసేందుకు ప్రభుత్వ సభలను వేదికగా చేసుకోవడం సిగ్గుచేటు. ప్రజల సొమ్ముతో నిర్వహించే సభల్లో ఇటువంటి వ్యక్తిగత దూషణలు చేయడం ప్రజల విలువైన సమయంతో పాటు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం కిందకు వస్తుందనే కనీస జ్ఞానాన్ని సీఎం జగన్ అలవర్చుకోవాలని చిరంజీవిరావు హితవు పలికారు.

## చంపడం జగన్ బ్లడ్‌లోనే ఉంది

**- జగన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే రామానాయుడు**



**పాలకొల్లు (చైతన్యరథం):** పోలవరం ప్రాజెక్టుపై 21 ప్రశ్నలను సంధిస్తూ ముఖ్య మంత్రి జగన్‌కు టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామా నాయుడు బహిరంగ లేఖ రాశారు. పోలవరం పాలిట జగన్ శనిలా తయార య్యారని లేఖలో మండిపడ్డారు. పోల వరం ప్రాజెక్టును నాశనం చేశారని అన్నారు. ప్రాజెక్టు పనులను జగన్ చేపడుతున్న తీరును చూస్తే 2030 నాటికైనా ప్రాజెక్టు పూర్తి అవుతుందా? అనే అనుమానాలు కలుగుతు న్నాయని ఎద్దేవా చేశారు. కమిషన్లకు కక్కుర్తి పడటం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతిందన్నారు. చంద్రబాబు హయాంలో పోలవరంకు అవార్డులు వచ్చాయని, జగన్ హయాంలో చివాట్లు వస్తున్నాయని అన్నారు. పోలవరం ప్రాంతాన్ని నిషేధిత ప్రాంతంగా ఎందుకు మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. విద్రోహం, విధ్వంసం, చంపడం జగన్ బ్లడ్‌లోనే ఉందని రామానాయుడు ధ్వజమెత్తారు.

## సీఎం డైరెక్షన్లోనే ఓట్ల తొలగింపు

**- మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ**



**విశాఖపట్నం (చైతన్యరథం):** విశాఖలో 40 వేల ఓట్లను తొలగించారని టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఆక్షేపించారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఓట్ల తొలగింపుపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. కలెక్టర్ ఇచ్చిన తప్పుడు నివేదికలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సరైన యాక్షన్ లేకపోవడం వల్లే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి, న్యాయం చేయాలని కోరామన్నారు. వీటన్నిటిపైన పరిశీలించేందుకు ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయాలని కూడా కోరామన్నారు. అవసరమైతే కోర్టును కూడా ఆశ్రయిస్తామని, తాత్కాలిక వలసలు పేరుతో తొలగించారు. అసలు ఈ నిబంధనే లేదు. ఓట్ల తొలగింపుపై కలెక్టర్ తప్పుడు నివేదిక ఇచ్చారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో టీడీపీని ఓడించాలనే తాపత్రయంతో ముఖ్యమంత్రి డైరెక్షన్లో ఇదంతా జరుగుతుందని ఎమ్మెల్యే రామకృష్ణబాబు మండిపడ్డారు.

# ఓటమి భయంతో ఉచ్ఛనీచాలు వదిలేసిన జగన్‌రెడ్డి



**- ప్రతిపక్ష నేతలను తూలనాడిన ముఖ్యమంత్రిపై కన్నా ధ్వజం**

**- తల్లి, చెల్లిని వాడుకుని వదిలేసిన నీతి రాహిత్యం జగన్‌ది**

**అమరావతి (చైతన్యరథం):** ముఖ్యమంత్రి పదవిలో ఉన్నాననే విషయాన్ని విస్మరించి ఉచ్ఛనీచాలు లేకుండా ప్రతిపక్ష నేతలపై దిగజారుడు విమర్శలు చేయడం జగన్‌మోహన్‌రెడ్డిలోని ఓటమి భయానికి సంకేతమని టీడీపీ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ విమర్శించారు. అందులోనూ ప్రభుత్వ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చౌకబారుగా మాట్లాడటం, ప్రతిపక్ష నేతలపై నిర్లజ్జగా వ్యక్తిగత దూషణలకు దిగటాన్ని కన్నా తప్పుబట్టారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గతంలో ఎన్ని పార్టీలు, ఎందరు కలిసివచ్చినా నా వెంట్రుకకూడా పీకలేరన్న జగన్మోహన్ రెడ్డి, కేవలం 9 నెలల్లోనే స్వరం మార్చి, పసిపిల్లల ముందు బూతులు మాట్లాడే దుస్థితికి వచ్చారన్నారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, నేతన్నలనే తేడాలేకుండా బహిరంగ సభలు, సమావేశాల్లో తానేం మాట్లాడుతున్నాననే ఇంగితం లేకుండా నోటికి పని చెబుతున్నారు. ప్రతి సంవత్సరం రైతులు తీవ్రంగా నష్టపోతుంటే, వారిని ఆదుకోవడానికి జగన్ ఏనాడూ ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అకాల వర్షాలకు ధాన్యం తడిచి నష్టపోయిన వరిరైతుల ముఖం చూడటానికి కూడా జగన్‌కు మనసొప్పలేదు. పొగాకు, మిర్చి, ఇతర వాణిజ్య పంటలు వేసిన రైతులు గిట్టుబాటు ధరలేక తీవ్రంగా నష్టపోతే, వారికి రూపాయి సాయం అందించింది లేదు. ఖరీఫ్ మొదలైనా, దుక్కి దున్ని విత్తనం వేయలేక రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే, జగన్ ఏనాడూ వారి గోడు ఆలకించింది లేదని కన్నా విమర్శించారు.

### గురివిందగింజలా జగన్ తీరు

నాలుగేళ్ల పైచిలుకు పాలనలో ప్రజలకు చేసిందేమీ లేక, చెప్పుకోవడానికి ఏమీ లేకనే జగన్మోహన్ రెడ్డి గురివిందగింజ మాదిరి ఎదుటి వారిపై విమర్శలు చేస్తున్నారని కన్నా దుయ్యబట్టారు. ఈ ముఖ్యమంత్రికి, మంత్రులకు ప్రజల గురించి ఆలోచించడం, పరిపాలన చేతగాదని తేలిపోయింది. అందుకే ఎవరు ఏమి అడిగినా బూతులు తప్ప మరోటి వారి నోటినుంచి రావడం లేదు. చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్‌ల వైపు జగన్ ఒక వేలెత్తి చూపితే, మిగిలిన వేళ్లన్నీ ఆయన బాగోతాల్ని ఎత్తిచూపుతాయి. పేరుకేమో వైఎస్సార్ పార్టీ అంటూ, ఆ వైఎస్ ఆత్మ క్షోభించేలా సొంత కుటుంబాన్నే వీధిన పడేశారు. జగన్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి తల్లి, చెల్లి కాలికి బలపం కట్టుకొని తిరిగితే, అధికారంలోకి వచ్చిన తరువాత, వారిని భయభ్రాంతులకు గురిచేసి హైదరాబాద్‌లో తలదాచుకునేలా చేశారు. గతంలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్‌రెడ్డి అగడాలు, దుశ్చర్యలు తోటి మంత్రులకు చెప్పుకొని వాపోయేవారు. ఈనాడు జగన్ పక్కన ఉన్నవారే అనాడు రాజశేఖర్‌రెడ్డితో నీలాంటి వాడి కడుపున జగన్ పుట్టాల్సింది కాదని అనలేదా అని కన్నా ప్రశ్నించారు? ఇలా చెప్పుకుంటూపోతే జగన్‌రెడ్డి చీకటి బాగోతాలు చాలా ఉన్నాయి. అవన్నీ ప్రజలకు తెలియవనుకోవడం జగన్ మూరత్వమేనన్నారు. 16 నెలలు జైల్లో ఉండివచ్చిన వ్యక్తి.. ఏ మచ్చాలేని చంద్రబాబుని విమర్శించడం సిగ్గుచేటు. చంద్రబాబు ముసలివాడు అనిహేళన చేస్తున్న జగన్, టీడీపీ అధినేతతో ఏ విషయంలో అయినా పోటీపడగలరా? అభివృద్ధిలో గానీ, సంక్షేమ పథకాల అమల్లోగానీ, ప్రజల్లోకి వెళ్లి ధైర్యంగా వారికష్టసుఖాల్లో పాలుపంచుకోవడంలో గానీ ఏ విషయంలో నైనా జగన్ సరితూగగలరా? గతంలో చంద్రబాబు అనపర్తిలో ప్రభుత్వం, పోలీసులు అడ్డుకున్నా లెక్కచేయకుండా ప్రజల్ని కలవడానికి 7కిలో మీటర్లు నడిచివెళ్లి, తాను అనుకున్నది చేశారు.. అదీ చంద్రబాబు అంటే. 10 కిలోమీటర్ల దూరం కూడా రోడ్డుపై ప్రయాణించ కుండా గాల్లో తిరిగే జగన్ కు, చంద్రబాబుకి పోలికా? పోలీసుల్ని కాపలాపెట్టుకొని రాష్ట్రాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్న జగన్మోహన్ రెడ్డి, అయన మంత్రివర్గం విమర్శలు, దూషణలకే పరిమితమైంది. ప్రతిపక్షాలు విమర్శిస్తే, ఆ విమర్శల్లో తప్పొప్పులు ఏమున్నాయి.. మనం ఏం సరిదిద్దుకోవాలనే ఆలోచన చేయకుండా, నోరుందని బూతులు వల్లెవేస్తే ప్రజలు ఏదోఒక రోజు మీ మూటముల్లే సర్ది బంగాళా ఖాతంలో విసిరేస్తారు. వ్యక్తిగత విమర్శలతో ఎదుటి వారి వ్యక్తిత్వాన్ని, స్థాయిని కించపరచడం తప్ప, ప్రజలకు ఇదిచేశానని చెప్పుకోలేని దుస్థితిలో జగన్ ఆయన మంత్రులు ఉన్నారు. రాష్ట్ర సంపద మొత్తాన్ని జగన్, అయన మంత్రులు, వైసీపీనేతలు యథేచ్ఛగా ఏకీకృత దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రజలు ఎక్కడ తమ అవినీతి, దోపిడీని నిలదీస్తారోనన్న భయంతో వారిముఖం చూడటానికి భయపడుతున్నారు. ముఖ్యమంత్రి అయ్యి నాలుగున్నరేళ్లు అయ్యింది. సిగ్గు లేకుండా ఇంకా దుష్ప్రచారాన్నే నమ్ముకున్నారు. జగన్‌కు నిజంగా దమ్ము, ధైర్యముంటే తాను ఇదిచేశానని ప్రజలకు చెప్పుకొని, వారి ముందుకెళ్లి ఓట్లు అడగాలి. ఈ సైకో ముఖ్యమంత్రిని, అసమర్థ ప్రభుత్వాన్ని ఎప్పుడు గోతిలో కప్పెడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని కన్నా స్పష్టం చేశారు.

# నెల్లూరు జీజీహెచ్‌లో ఆరుగురు అనుమానాస్పద మృతి

**- ఆక్సిజన్ అందకపోవడమే కారణం అంటున్న మృతుల కుటుంబ సభ్యులు**

**- కొట్టిపారేస్తున్న వైద్యులు, అధికారులు**



**నెల్లూరు (చైతన్యరథం):** నెల్లూరు జీజీహెచ్‌లో ఘోరం జరిగింది. ఎమ్‌ఐసీయూ వార్డులో ఒక్కరోజే ఏకంగా ఆరుగురు మృత్యువాతపడ్డారు. వీరంతా ఆక్సిజన్ అందకపోవడం వల్లే చనిపోయారని వారి బందువులు, ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నాయి. అయితే ఈ వార్తను జీజీహెచ్ డాక్టర్లు కొట్టిపారేస్తున్నారు. ఆరుగురు ఒకేసారి చనిపోలేదని, ఉదయం నుంచి సాయంత్రం లోపు అరుగు రు చనిపోయినట్లు చెబుతు న్నారు. ఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి శనివారం సాయంత్రం జీజీహెచ్‌ను సందర్శించారు. అస్పత్రిలోని ఎమ్‌ఐసీయూ వార్డును, ఆక్సిజన్ ప్లాంట్‌ను పరిశీలిం చిన కలెక్టర్... రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో జరిగిన మరణాలపై డిఎంహెచ్వో, సూపరింటెండెంట్‌తో పూర్తిస్థాయిలో విచారణ జరిపించామని, చనిపోయిన ఆరుగురు కూడా పలు అనారోగ్య కారణాలతో మరణించారని వైద్యులు నిర్ధారించారని కలెక్టర్ తెలిపారు. చనిపోయనవారంతా పెద్ద వయస్కులని, ఇందులో ఎటువంటి కుట్ర లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఘటనలో అధికారులు, డాక్టర్లు ఎటువంటి ప్రమాదం లేదని చెబుతున్నప్పటికి ఒకేరోజు ఇంతమంది చనిపో వడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో వైద్యరంగానికి పెద్దపీట వేస్తూ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని, ముఖ్యమంత్రి జగన్ అతని ప్రభుత్వం చెబుతున్న తరుణంలో నెల్లూరు జీజీహెచ్‌లో అనుమానస్పద స్థితిలో ఒకే రోజు ఆరుగురు చనిపోయవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

## రోగుల మృతిపై విచారణ చేపట్టాలి



**- కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి డిమాండ్**

**నెల్లూరు (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరోక్షంగా విమర్శలు గుప్పించారు. జీజీహెచ్‌లో రోగులు మృతి చెందడం దురదృష్టమని, రోగులు చనిపోవడంపై పలు సందేహాలు కలుగుతున్నాయని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గతంలో కరోనా సమయంలో రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో సమీక్షలు నిర్వహించారు. ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదంటూ వైసీపీ ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు.

# ఓటమి భయంతో సీఎం జగన్‌లో నిరాశ, నిస్పృహలు

**- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**

**చిలకలూరిపేట (చైతన్యరథం):** ఓటమి భయంతో సీఎం జగన్‌లో నిరాశ, నిస్పృహలు ఆవహించాయని.. అందుకే నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రోజురోజుకూ ప్రజల్లో వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందని... ఓటమి భయంతోనే జగన్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని తెలిపారు. చిలకలూరిపేటలోని తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడారు. చంద్రబాబు, లోకేశ్,



బాలకృష్ణపై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు, విమర్శలను తీవ్రంగా ఖండించారు. నాలుగేళ్ల పాలనలో ఏం చేశారో చెప్పకుండా ప్రజాధనంతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రతిపక్ష నేతలపై వ్యక్తిగత విమర్శలు చేయడం శోచనీయమని అన్నారు. గత ఎన్నికల్లో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్.. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రజల్లో విష బీజాలు నాటాలని చూడటం దుర్మార్గమని మండి పడ్డారు. ఇప్పటివరకు ప్రతిపక్ష నేతలను మంత్రులతో నోటికొచ్చినట్లు తిట్టించారని... ఇప్పుడు సీఎం జగనే తిట్లదండకం అందు కున్నారని అన్నారు.
నోటికి వచ్చినట్లు మాట్లాడు తున్న జగన్ సహా మంత్రులు, తాబేదార్లకు బుద్ధి చెబుతామని ప్రత్తిపాటి హెచ్చరించారు.

## 11ఏళ్ల గిరిజన చిన్నారిపై కామాంధుల దాడి హేయం

**- గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ ఆగ్రహం**



**గుంటూరు (చైతన్యరథం):** వైసీపీ పాలనలో రాష్ట్రంలో గిరిజనులకు రక్షణ లేకుండా పోయిందని, గిరిజనులపై రోజుకొక దాడి, గిరిజన మహిళలపై వారానికో రేప్ అన్నట్లు పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతోందని గుంటూరు జిల్లా టీడీపీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ ధ్వజమెత్తారు. గిరిజనులపై దాడులు పెరిగిపోతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సీఎం జగన్‌రెడ్డి ఇంటికి మూడు కి.మీ దూరంలో 11 ఏళ్ల గిరిజన బిడ్డపై కామందులు మానభంగానికి పాల్పడటం సిగ్గుచేటున్నారు. రాష్ట్రంలో గిరిజనులపై దాడులు జరుగుతుంటే వైసీపీ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు.

ముద్దాయిలను అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తోంది. మొన్న ఏలూరు జిల్లాలో నాల్గవ తరగతి గిరిజన విద్యార్థిని చంపేశారు. నిన్నఒంగోలు లో గిరిజన బాలుడిని చావబాది నోట్లు మూత్రం పోశారు. అనంతపురంలో ఎవరు లేని సమయంలో గిరిజన ఆడవాళ్ళను కోరికలు తీర్చమని వేధించారు. కూలీ పని చేసుకుంటూ పి.హెచ్.డి చేసిన గిరిజన మహిళ డా సాకే భారతి ఉద్యోగం కోసం కాళ్ళు పట్టుకున్న కరుణించలేదు. కులం, మతం చూడం అంటూనే గిరిజన బిడ్డలపై వివక్ష చూపుతున్నారని రామకృష్ణ మండిపడ్డారు.

## వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**- కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ డిమాండ్**



**మచిలీపట్నం (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రైతులు నష్టపోతూనే ఉన్నారని గతంలో చేతికి వచ్చిన పంటను సరైన సమయంలో కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలకు కల్లంలో ధాన్యం తడిచి రైతు రోడ్డున పడ్డారని కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. ప్రతి వేసవి కాలంలో పంటకాలువలు పూడికలు తీయడం, కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క ,నాచును తొలిగించడం, డ్రైన్ల పూడికలు తీపించడం వంటి పనులు నీటిపారుదల శాఖ చేయాల్సిన మొదటి పని కానీ అటువంటి చర్యలు ఈ ప్రభుత్వం ఏది ఇంత వరకు చేపట్టలేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో రైతులను ఆదుకొనేవిధంగా విత్తనాలను ,ఎరువులు ,వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందచేస్తే... నేటి వైసీపీ పాలకులు గడిచిన 4 సంత్సరాలలో రైతులకు ఉపయోగపడే ఎటువంటి పరికరాలను అందచేయలేదని దుయ్యబట్టారు.

## 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- తెనాలిలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం**
**- మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్**



**తెనాలి (చైతన్యరథం):** 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, టీడీపీ మహానాడు వేదికగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకువెళ్లాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శ్రేణులకు సూచించారు. శనివారం తెనాలి పట్టణంలోని పెండ్యాల వెంకట్రావు కళ్యాణ మండపం నందు పట్టణంలోని 40 వార్డుల క్లస్టర్లు మరియు యూనిట్ ఇన్‌ఛార్జులు, బూతు ఇన్‌ఛార్జులు, బీఎల్‌ఓ, బీఎల్ఏలతో నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, అన్ని విధాలుగా నష్టపోయిన ఏపీని తిరిగి గాడిలో పెట్టాలంటే అది చంద్రబాబుకే సొంత మన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ సహకారంతో తాగునీరు సరఫరా

**- జలధార పేరుతో తాడేపల్లి పట్టణం 6వ వార్డుకు తాగునీరు సరఫరా**



**మంగళగిరి (చైతన్యరథం):** తాడేపల్లి పట్టణం 6వ వార్డులో తాగునీటిని లిఫ్ట్ చేసే మోటర్లు మరమ్మత్తులకు గురికావడంతో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీనితో రెండు రోజుల నుంచి తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. శనివారం జలధార పేరుతో మంచినీటి ట్యాంకర్‌ను పంపించి తాగునీటిని సరఫరా చేయించారు. వాటర్ ట్యాంకర్ ను పంపి తాగునీటిని సరఫరా చేసిన నారా లోకేష్ కు 6వ వార్డు నివాసితులు ధన్యవాదములు తెలిపారు.

## ఓటర్ల జాబితాపై ప్రత్యేక సమగ్ర సమావేశం

**గుంటూరు (చైతన్యరథం):** తూర్పులో 7వ క్లస్టర్ హఫీజ్ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2024 గురించి సమావేశంలో ముఖ్య అతిధిగా గుంటూరు తూర్పు నియోజక వర్గం ఇంచార్జ్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ పాల్గొన్నారు. కావున ఈ సమావేశానికి క్లస్టర్ ఇంచార్జీ,యూనిట్ ఇంచార్జ్ లు, బిఎల్ఓ డివిజన్ల ప్రెసిడెంట్ కమిటీ కార్య వర్గంతో పాటు కార్పొరేటర్లు, కార్పొరేటరుగా పోటీ చేసిన అభ్యర్థులు, రాష్ట్ర, పార్లమెంట్, నియోజక వర్గ అన్నీ అనుబంధ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు,



కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు హయాంలో..

# కరెంటు కోతలు, ఛార్జీల బాదుడు లేవు

- ఫ్యాను గుర్తుకు ఓటేసిన పాపానికి ఇళ్లలో ఫ్యాను వేసుకోలేని పరిస్థితి
- అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని, 7 మార్లు పెంచిన జగన్‌రెడ్డి
- నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి



**నెల్లూరు (చైతన్యరథం):** చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో కరెంటు కోతలు లేవు. చార్జీల బాదుడు లేదని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఆరోపించారు. కోవూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో చేజర్ల మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ వినియోగదారుల నుంచి ఇంధన సర్దుబాటు చార్జీలు, ట్రూ అఫ్ ఛార్జీలు వసూలు చేయగా, రాష్ట్ర విభజన తరువాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం, విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, ఇంధన సర్దుబాటు చార్జీలు కానీ, ట్రూ అఫ్ ఛార్జీలు కానీ వినియోగదారులు నుండి వసూలు చేయకుండా ప్రభుత్వమే బరించిందన్నారు. అదే విధంగా పొరుగున ఉన్న తెలంగాణా రాష్ట్రంలో, ట్రూ అఫ్ ఛార్జీలు రూ.12718 కోట్లు వసూలు చేయాలని, ఈ అర్ సి ఆ రాష్ట్ర ప్రభుత్వంను ఆదేశించినా, ఆ రాష్ట్ర ప్రభుత్వం వాటిని వినియోగ దారులు నుండి వసూలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే బరిస్తుందన్నారు. మన రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం జన్కో ఆధ్వర్యంలో నడిచే థర్మల్ స్టేషన్ ల్లో కేవలం రూ.4 యునిత్ ఉత్పత్తి అవుతుంటే ఆ థర్మల్ స్టేషన్ నిర్వీర్యం చేసి, ప్రైవేట్ విద్యుత్ సంస్థల నుంచి అధిక ధరకు అంటే యూనిట్ 16 రూపాయలు వంతున కొనుగోలు చేసి అభారాన్ని ట్రూ అఫ్ ఛార్జీలు పేరుతో వినియోగ దారులపై వేస్తున్నది. అంతే కాకుండా 2014 నుండి 2019 వరకూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వాడుకున్న విద్యుత్ కు కూడా నేడు వైసిపి ప్రభుత్వం ట్రూ అఫ్ ఛార్జీలు వసూలు చేస్తున్నది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వాడుకున్న విద్యుత్ కు ఇప్పుడు ట్రూ అఫ్ ఛార్జీలు వసూలు చేయడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం నాడు విద్యుత్ ఛార్జీలు పెంచకపోయినా పెంచారని, ప్రసారం చేసి, నేను అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలను పూర్తిగా తగ్గిస్తామని చెప్పిన జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి వినియోగదారులపై రూ.17093 కోట్లు భారం మోపి, ఫ్యానుగుర్తుకు ఓటేసిన పాపానికి ప్రజలు ఇళ్ళల్లో ఫ్యాను వేసుకోలేని పరిస్థితి కల్పించారని వాపోయారు. వైసిపి ప్రభుత్వం ఏకంగా వినియోగదారులు నుండి మూడు రకాల ట్రూ అఫ్ ఛార్జీలను వసూలు చేస్తుంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించడంతో పాటు తెలంగాణలో లాగే మన రాష్ట్రంలో కూడా ట్రూ అఫ్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ జోలికొస్తే నాలుక కోస్తా

- సీఎం జగన్‌కు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి హెచ్చరిక



**నెల్లూరు (చైతన్యరథం):** గొప్ప వ్యక్తిత్వం.. మనస్తత్వం కలిగిన నందమూరి బాలకృష్ణ జోలికి వచ్చినా.. అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక కోస్తానని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సీఎం జగన్‌ని హెచ్చరించారు. బసవతారకం హాస్పిటల్ ఏర్పాటు చేసి నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్న గొప్ప వ్యక్తి బాలకృష్ణ అని అన్నారు. నువ్వు చంపేస్తానని భయపడి.. నీ చెల్లి, నీ తల్లి ప్రాణ భయంతో తెలంగాణ రాష్ట్రానికి పారిపోయిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. తండ్రి అధికారాన్ని అడ్డపెట్టుకొని జగన్మోహన్‌రెడ్డి వేలకోట్లు సంపాదించారని.. 11 కేసుల్లో ముద్దాయిగా ఉంటూ 16 నెలలు చిప్ప కూడు తిన్నారని విమర్శించారు. నందమూరి, నారా కుటుంబాలు 30 ఏళ్ల రాష్ట్రాన్ని పాలిస్తే ఒక్క అవినీతి మరక లేదన్నారు. ప్రజాసేవ తప్ప.. అవినీతి, అక్రమాలు బాలకృష్ణకు తెలియదన్నారు. బాలకృష్ణపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక కోస్తామని... రాష్ట్రంలో తిరగనివ్వకుండా అడుగడుగునా అడ్డుకుంటామని కోటంరెడ్డి హెచ్చరించారు.

# టీడీపీ మేనిఫెస్టోతోనే పేద ప్రజల అభ్యున్నతి

- మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం



**జగ్గంపేట(చైతన్యరథం) :** జగ్గంపేట గ్రామంలో ఇంటింటికి భవిష్యత్తుకుగ్యారెంటీ కరపత్రాలు పంపిణీ జగంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని జ్యోతుల నెహ్రూని ఎమ్మెల్యేగా, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఈ రాష్ట్రానికి ఉందని ఈ సైకో ముఖ్యమంత్రిని ఇంటికి పంపించాలని పేద ప్రజల రక్తాన్ని జలగలా తాగుతున్న ఈ నియంత జగన్‌కు బై బై చెప్పాలని గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి అభ్యర్థించారు. చంద్రబాబు మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా సంవత్సరానికి అందిస్తారని జిల్లాలో బస్సు ప్రయాణం ఉచితంగా ఏర్పాటు చేయడమే కాకుండా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు వరకు మహిళలకు నెలకు 1500 రూపాయలు స్త్రీశక్తి నిధిని ఏర్పాటు చేయడం బీసీలకు పటిష్టమైన చట్టాలను తీసుకురావడం రైతులకు 20 వేల రూపాయలు రైతు భరోసా కల్పించడం 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటి ఎన్నో మేనిఫెస్టోలో రూపొందించారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, టిడిపి యువనేత రాయి సాయి, మాజీ ఎంపీటీసీ నండ్ల, చిరంజీవి, పోరాడ బాబురావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఓటర్ సమగ్ర సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

- పోస్టర్ విడుదల చేసిన జిల్లా తెలుగుయువత



**గుంటూరు (చైతన్యరథం):** ఓటర్ల జాబితాపై జరుగుతున్న సమగ్ర సర్వేను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఓటర్ లిస్టులో మీ ఓటు ఉందో లేదో సరిచూసుకోవాలని జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ కోరారు. "పౌరుడా మేలుకో నీ ఓటును కాపాడుకో ప్రజల చేతిలో ఆయుధం ఓటు... అది లేకుంటే ప్రజాస్వామ్యానికే చేటు" అంటూ అవగాహన కల్పిస్తూ రూపొందించిన కరప్రతాలు, వాల్ పోస్టర్లను జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నేతలతో కలిసి సాయికృష్ణ శనివారం గుంటూరులో ఆవిష్కరించారు. ఆగస్ట్ 21 వరకు నిర్వహించే సమగ్ర సర్వేలో పాల్గొని ఓటర్ నమోదులోని సమస్యలను బిఎల్ఓ దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేయించుకోవాలని సాయికృష్ణ సూచించారు.

# సైకో పాలనతో రాష్ట్రం అతలాకుతలం

- అరాచక పాలనకు చరమగీతం
- రానున్నదీ టీడీపీ ప్రభుత్వమే
- వైసీపీ కథ కంచికే..
- కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ సత్యనారాయణ మూర్తి



**కాకినాడ (చైతన్యరథం) :** సైకో పాలనతో రాష్ట్రం అతలాకుతలం అవుతోందని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో ప్రచారంలో భాగంగా 'వస్తున్నా- మీ గ్రామానికి - మీ అనంతలక్ష్మీ' 18వ రోజు కార్యక్రమం రూరల్ మండలం రమణ య్యపేటలో రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి నేతృత్వంలో శనివారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను, టీడీపీ మేనిఫెస్టోతో జరిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రానున్నది టీడీపీ ప్రభుత్వమే నని, ఈ ఎన్నికలతో వైసీపీ కథ కంచికి చేరడం ఖాయమన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కివెళ్లిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఓడిపోతామని గుర్తించిన వైసీపీ చివరికి దొంగ ఓట్లు చేర్పించడం, ఒకే డోర్ నెంబర్లపై వందల సంఖ్యలో ఓట్లు చేర్పించు కునే దౌర్భాగ్య స్థితికి చేరిందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. అన్నివర్గాలకు న్యాయం చేస్తామన్నారు. మహిళలకు మళ్లీ మంచిరోజులు రానున్నాయ న్నారు. వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై అరాచ కాలు పెరిగాయన్నారు.జగన్ ప్రభుత్వంలో ప్రజలు అధిక ధరలు, అధికపన్నులతో తల్లడిల్లిపో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టసమ యంలో ఆదుకున్న తల్లిని చెల్లిని తరిమివేసిన ఘనుడు జగన్ అని చివరికి తనకు ఓటు వేసిన ప్రజలను సైతం చూడకుండా తన పర్యటనలో పరదాలు పట్టుకుంటున్నాడని అలాంటి ముఖ్య మంత్రి మనకు అవసరమా అని ప్రశ్నించారు. ప్రజలు మరోసారి మోసపోకుండా జగన్‌ను ఇంటికి పంపించాలని, ప్రతి ఒక్కరూ అప్రమత్తులై టీడీపీకి ఓటేసి చంద్రబాబును ముఖ్య మంత్రిని చేయాలని మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ సత్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు.

## నేతన్నలపై జగన్‌రెడ్డి నీతిలేని రాజకీయం

- జగన్‌రెడ్డి నేతన్నలకు ఇచ్చింది రవ్వంత రద్దు చేసిన పథకాలు కొండంత
- టీడీపీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మండిపాటు



**విజయవాడ (చైతన్యరథం):** అధికారంలో ఎవరున్నా సాధారణంగా ఇచ్చే పథకాలను తాను కొత్తగా ఇస్తున్నా అంటూ ప్రచారం చేసుకునే సిగ్గులేని ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని టీడీపీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. జగన్‌రెడ్డి నేతన్నలకు రావలసిన పథకాలు, సబ్సిడీలు ఎత్తేసి పెన్షన్, రేషన్ అందిస్తున్నాను, అదే వారి అభివృద్ధి అనేలా మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. కాళ్లు చేతులు నరికేసి బటన్ నొక్కి ఎంతో కొంత డబ్బులు వేస్తా ప్రశాంతంగా బతికేయండి అన్నట్లు నేతన్నల విషయంలో జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నాడన్నారు. వెంకటగిరిలో నేతన్న నేస్తమంటూ బటన్ నొక్కాడు. తెల్ల రేషన్ కార్డుదారులకు వచ్చే పథకాలను కలిపి నేతన్నలకు ఎంతో చేస్తున్నా అని చెప్పుకోవడానికి సిగ్గులేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో నేతన్నలకు ప్రతి ఏటా 250 కోట్లు బడ్జెట్ కేటాయించారు. రూ.110 కోట్ల చేనేత రుణాలను మాఫీ చేశారు. లక్ష మంది చేనేత కార్మికులకు 100 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి 2 లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలిచ్చారు. కానీ నేడు.. అన్ని పథకాలు ఎత్తేసి ఆర్భాటంగా సభ పెట్టడానికి సిగ్గుపడాలని గురుమూర్తి ధ్వజమెత్తారు.

## జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైంది : బడేటి



**ఏలూరు (చైతన్యరథం):** రాష్ట్రంలో సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్న మైందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జీ బడేటి చంటి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకటే నినాదం కోడై కూస్తోందని, మేం నమ్మం జగన్ అంటూ ప్రజలు ముక్తకంఠం తో నినదిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఏలూరు 47వ డివిజ న్ ఇజ్రాయేల్ పేట నుంచి శనివారం మహాశక్తి చైతన్య రథాన్ని బడేటి చంటి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలు తోందని, పిల్లల భవిష్యత్ అంధకారమయంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో భయాన్ని విడవాడి తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తమ బాధ్యతను గుర్తెరిగి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు.

## వైసీపీ ప్రభుత్వానికి పోయే కాలం దగ్గరపడింది : వల్లూరి కిరణ్



**అమరావతి (చైతన్యరథం):** యువగళం పాదయాత్రతో వైసీపీ నేతల వెన్నులో వణుకు మొదలైందని, ఒక్క చాన్స్ అంటూ అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నాలుగే ళ్లలో రాష్ట్రాన్ని 40 ఏళ్లు వెనక్కి నెట్టారని టీడీపీ యువనేత వల్లూరి కిరణ్ అగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో అన్ని వ్యవ స్థల్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. యువతకు ఉపాధి ఉద్యోగాలు లేక, రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి పాలన గాలికొదిలి ప్రతిపక్షాలపై కక్షసాధింపులకు చర్యలకు మాత్రమే పరిమితమయ్యారని ధ్వజమెత్తారు. వైసీపీ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని, వైసీపీకి ప్రభుత్వానికి పోయే కాలం దగ్గరపడిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనంపి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్దంగా ఉన్నారని అన్నారు.

## ఈ నెల 27న కుమ్మర్ల ఆత్మగౌరవ దీక్ష

- కరపత్రాలు విడుదల చేసిన కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి (చైతన్యరథం):** వైసీపీ నిరంకుశ ప్రభుత్వంలో చేతి వృత్తిదారులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ఎటువంటి ప్రోత్సాహం లేక చేతి వృత్తి దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన విజయవాడలో జరుగనున్న 'కుమ్మర్ల ఆత్మగౌరవ దీక్ష' కరపత్రాలను ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. చేతి వృత్తిదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కుమ్మర్ల డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలన్నారు.

చైతన్యరథం

# నేటి నుంచి రాప్తాడులో మహాశక్తి చైతన్యయాత్ర

- ముత్తవకుంట్ల నుంచి యాత్రను ప్రారంభిస్తాం
- మాజీ మంత్రి పరిటాల సునీత



**రాప్తాడు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ మహిళా శక్తి ఏంటో చూపించే సమయం వచ్చిందని ఇక నుంచి గ్రామాల్లో విస్తృతంగా మహాశక్తి చైతన్య యాత్ర సాగుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మహాశక్తి చైతన్య యాత్ర చేపడు తున్నట్లు తెలిపారు. రాప్తాడు నియోజక వర్గంలో ఈ యాత్ర కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల నుంచి నేడు ప్రారంభించనున్నట్లు చెప్పారు. మహిళల కోసం టీడీపీ హామీ ఇచ్చిన 'మహాశక్తి' పథకాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ మహాశక్తి చైతన్య యాత్ర చేపట్టినట్టు మహిళా నేతలు తెలిపారు.

ఇందుకోసం ప్రత్యేక ప్రచార వాహనం కూడా తయారు చేసినట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 రోజుల పాటు, 1750 మంది మహిళా నేతలు, 7000 ప్రాంతాలలో తిరిగి, 50 లక్షల మంది మహిళలను కలుసుకుంటారని వివరించారు. రాప్తాడు నియోజక వర్గంలో మొత్తం ఆరు మండలాల్లో 41 గ్రామ పంచాయతీలలో ఈ యాత్ర సాగేలా ప్రణాళిక చేసినట్టు వివరించారు.

## వైసీపీ ప్రభుత్వానికి చమరగీతం పాడేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

- తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం



**అమరావతి (చైతన్యరథం):** తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు అధ్యక్షతన శనివారం క్లస్టర్, యూనిట్, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జ్ లతో ఓటర్ వేరిఫికేషన్‌పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 21వ తేదీ నుంచి జరుగుతున్న ఓటరు జాబితాలోని తొలగింపులు, చేర్పులు, టెలిగ్రామ్, మన టీడీపీ, ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ల తనిఖీ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొనాలని సూచించారు. దొంగ ఓట్లు తెలుసుకొనేందుకు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. అధికార పార్టీ చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వస్తున్నదందని, ఓటమి భయం వెంటాడటంతో ఇప్పటి నుంచే టీడీపీ ఓటర్లను జాబితాల నుంచి తొలగిస్తున్నారన్నారు. అందుకే టీడీపీ ఓటర్లను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.



ఆత్మకూరులోని శ్రీధర్ గార్డెన్స్‌లో జరిగిన ఆత్మకూరు నియోజక వర్గ టిడిపి బూత్ కమిటీ కన్వీనర్ల శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటగిరి ఎమ్మెల్యే అనం రామనారాయణ రెడ్డి,ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి, చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, బులెట్ రమణ తదితర నాయకులు.



తుని టౌన్ లోగల 1వ వార్డులో'మీ ఇంటికి మీ దివ్య' కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య, సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు హాజరయ్యారు. దివ్య గడప గడపకు వెళ్ళీ భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యాని ఫెస్టోని వివరించి వారి సమస్యలు తెలుసుకున్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచడంలో సిద్ధహస్తుడు జగన్

- టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు

**నూజివీడు (చైతన్యరథం):** అభివృద్ధిని మరచి దుబ్బారా ఖర్చులతో, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచడంలో జగన్ సిద్ధహస్తుడని నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. చాట్రాయి మండలం కోటపాడు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు పేరుతో తన సొంత పత్రికకు కోట్ల రూపాయలు అడ్వర్టైజ్మెంట్‌ల రూపంలో కట్టబెడుతున్నారని అధికారంలోకి వచ్చింది మొదలు రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులు వేసి రంగుల ప్రపంచం చూపించిన జగన్ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. అమ్మ ఒడి ట్యాబ్లు బైజూస్ కండక్ట్ పేరుతో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి చాటు బిడ్డగా ఉన్న జగన్, నాడే వేల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని అధికారం చేపట్టాక ప్రజాధనాన్ని ఏ విధంగా కొల్లగొడుతున్నారు. రాష్ట్ర ప్రజలే చూస్తున్నారన్నారు. లైన్ లో 11 నుంచి 15000 ఖరీదు చేసే ట్యాబ్లను బైజూస్ కంటెన్స్ పేరుతో అదే ధరకు కొనుగోలు చేసినట్లు చూపారని వేలాదిగా ట్యాబ్ లో దర తగ్గాలిగా అంటే ఆ సొమ్ము ఎవరి జేబులోకి వెళ్లిందన్నారు. మద్య నిషేధం అమలు చేస్తానన్న జగన్ రెడ్డి ప్రభుత్వ దుకాణాలు తెరిచి మరీ మద్యం విక్రయిస్తున్నారని మద్యం తయారీ మాత్రం ఆయన అనుచరుల కంపెనీలకు ధారా దత్తం చేశారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కేంద్రం విచారణ నిర్వహిస్తే వేల కోట్ల రూపాయల అవినీతి బయట పడుతుందన్నారు.వీటన్నిటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చి జే టాక్స్ గా మారుస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వం మరేంతో కాలం మనుగడ సాగించలేదని ముద్దరబోయిన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు మంచిని పూర్ణచంద్రరావు, ఎలమంచిలి నన్నాజీ, మాజీ ఎంపీటీసీ బెనర్జీ, సర్పంచ్ చిమ్మటబోయిన పుల్లారావు, తెలుగు యువత అధ్యక్షులు మోదిగుముడి రమేష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు హరికోటి సంగీతరావు మరియు మండల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# పదేళ్లప్రాయంలోనే 50దేశాలు చుట్టేసిన చిన్నారి

- మూడేళ్ల వయసులో జర్మనీకి మొదటి టూర్
- వారాంతాలు, బ్యాంకు సెలవులలో టూర్ ప్లానింగ్
- ఎయిర్ పోర్ట్ నుంచే నేరుగా స్కూలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయన్న పేరెంట్స్



ప్రపంచంలోని యాభై దేశాలను పదేళ్లలోపే చుట్టివచ్చిందో చిన్నారి.. అదికూడా ఒక్కరోజు కూడా స్కూలు మానకుండా.. తల్లిదండ్రులతో కలిసి విదేశాలలో పర్యటించడం ఎంతో ఇష్టమని చెబుతున్న ఆ చిన్నారి ఇటీవలే పదవ పుట్టిన రోజు వేడుకలను సెలబ్రేట్ చేసుకుంది. లండన్ కు చెందిన ఆ చిన్నారి పేరు అదితి త్రిపాఠి.. తండ్రి దీపక్, తల్లి అవిలాశ త్రిపాఠి. భారత సంతతికి చెందిన దీపక్ ఉద్యోగరీత్యా లండన్ లో స్థిరపడ్డారు. తల్లిదండ్రులు ఇద్దరూ అకౌంటెంట్లుగా పనిచేస్తూ సెలవు రోజుల్లో విదేశాలను చుట్టివస్తున్నారు. మూడేళ్ల వయసులోనే అదితిని జర్మనీకి తీసుకెళ్లినట్లు దీపక్ చెప్పారు. ఆ ట్రిప్ లో అదితి సంతోషం చూసి సమయం దొరికినప్పుడల్లా విదేశాలకు వెళ్లివస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు 50 దేశాలకు వెళ్లి వచ్చామని తెలిపారు.

**స్కూలు ఎగ్గొట్టకుండా ఎలా సాధ్యమైందంటే..**

అదితి రెగ్యులర్‌గా స్కూలుకు వెళుతుందని దీపక్ చెప్పారు. వారాంతాల్లో, స్కూలుకు సెలవులు ఇచ్చినపుడు, బ్యాంకు సెలవులు కలిసి వచ్చినపుడు.. ఇలా సెలవుల్లో ప్లాన్ చేసి టూర్ కు వెళతామని వివరించారు. శుక్రవారం సాయంత్రం నేరుగా స్కూలుకు వెళ్లి అదితిని పికప్ చేసుకుని ఎయిర్ పోర్టుకు వెళ్లడం, ఆదివారం రాత్రికి తిరిగి రావడం చేస్తామన్నారు. ఒక్కోసారి సోమవారం ఉదయం ఫ్లైట్ దిగి అదితి నేరుగా స్కూలుకు వెళ్లేదని పాప తల్లి అవిలాశ చెప్పారు.

**టూర్లకు ఏటా రూ.21 లక్షలకు పైనే ఖర్చు..**

విదేశాలను చుట్టి రావడానికి ఏటా 20 వేల పౌండ్లు (మన రూపాయల్లో 21 లక్షలకు పైమాటే) ఖర్చవుతోందని దీపక్ వివరించారు. ఇంత డబ్బు ఖర్చు చేస్తున్నామని తామేమీ బాగా డబ్బున్న వాళ్లం కాదని చెప్పారు. అయితే, వీలైనంతగా పొదుపు చేస్తూ తమ కూతురుకు వివిధ దేశాలను, అక్కడి సంప్రదాయాలను పరిచయం చేయాలనే బలమైన సంకల్పంతో ఇదంతా చేస్తున్నట్లు వివరించారు. లండన్‌లో తను, తన భార్య అవిలాశ అకౌంటెం ట్లుగా పనిచేస్తున్నామని చెప్పారు. లండన్‌లో ఎన్నడూ హోటల్ లో తినలేదని, తమకు సొంత కారు కూడా లేదని వివరించారు. వర్క్ ఫ్రం హోం చేయడం ద్వారా తమ చిన్న కూతురును బేబీ కేర్ సెంటర్‌లో వదిలే ఇబ్బంది తప్పిందని, ప్రయాణ ఖర్చు కూడా తప్పిందని తెలిపారు.

**ఏయే దేశాలు చుట్టొచ్చారంటే..**

నేపాల్, సింగపూర్, థాయ్ లాండ్, నెదర్లాండ్స్, మొనాకో, జర్మనీ, నార్వే లతో పాటు దాదాపుగా యూరప్ లోని చాలా దేశాలకు వెళ్లి వచ్చినట్లు దీపక్ వివరించారు. ఈ పర్యటనలలో అదితికి కొత్త కొత్త స్నేహితులు పరిచయమయ్యారని, తనలో ఆత్మవిశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. ఇన్ని దేశాలు తిరిగినా తనకు మాత్రం నేపాల్ అంటే బాగా ఇష్టమని అదితి చెప్పింది. నేపాల్ లో తాను హార్స్ రైడింగ్ చేశానని, లాంగెస్ట్ కేబుల్ కార్ లో రైడ్ కు వెళ్లానని, ఎవరెస్ట్ శిఖరాన్ని చూశానని వివరించింది. నేపాల్ తో పాటు జార్జియా, అర్మేనియా దేశాలు కూడా బాగా నచ్చాయని అదితి తెలిపింది.

# కట్టలు కట్టలుగా విదేశీ కరెన్సీ..

- ఢిల్లీలోని ఐజీఐ విమానాశ్రయంలో రూ.10 కోట్ల విలువైన కరెన్సీ పట్టివేత
- లగేజీలో ఉంచిన బూట్లలో దాచిన నిందితులు
- ఇస్తాంబుల్‌కు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పట్టుకున్న అధికారులు



**న్యూఢిల్లీ :** ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానా శ్రయంలో కస్టమ్స్ అధికారులు భారీగా విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ చరిత్రలోనే తొలిసారిగా రూ.10 కోట్ల విలువైన విదేశీ నోట్లను పట్టుకున్నారు. ముగ్గురు తజికిస్థాన్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. విదేశీ కరెన్సీని లగేజీలో ఉంచిన బూట్లలో దాచి ఉంచినట్లు సమాచారం. ఇస్తాంబుల్‌కు విమానం ఎక్కేందుకు నిందితులు వెళ్తుండగా అధికారులు అడ్డు కున్నారు. వారి బ్యాగేజీని చెక్ చేయగా.. కట్టలు కట్టలు నోట్లు బయటపడ్డాయి. లెక్కించగా.. రూ.10.6 కోట్లు (7.20 లక్షల డాలర్లు లేదా 4. 66 లక్షల యూరోలు) ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు కస్టమ్స్ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నామని, విచారణ జరుగుతోందని చెప్పింది. కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. భారతదేశంలోని ఓ విమానాశ్రయంలో తొలిసారిగా ఇంత పెద్ద మొత్తంలో విదేశీ కరెన్సీని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. అధికారులు అదుపులోకి తీసుకున్న ముగ్గురిలో ఓ మైనర్ కూడా ఉన్నాడని కస్టమ్స్ అధికారులు తెలిపారు.

# కొండచరియలు విరిగిపడ్డి 26 మంది మృతి

- జాడలేని 82 మంది: విస్తృతంగా గాలింపు చర్యలు,
- మహారాష్ట్రలో ఘోర విషాదం
- గ్రామంలో 48 ఇళ్లలో 17 ఇళ్ళు పూర్తిగా శిథిలాల కింద సమాధి



**రాయ్‌గడ్:** రాయ్‌గఢ్ జిల్లాలో కొండచరియలు విరిగి పడంతో ఇర్షాల్ వాడి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. శిథి లాల కిందమరో నాలు గు మృతదేహాలను సెర్చ్ అండ్ రెస్క్యూ బృందాలు వెలికితీశాయి. ఈ విషాదంలో మరణించిన వారి సంఖ్య 26కి చేరుకుందని అధికారులు తెలిపారు. శనివారం ఉదయం ఇర్షాల్ వాడిలో కొండచరియలు విరిగిపడిన ప్రదేశం నుండి ఇద్దరు మహిళల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం అధికారి తెలిపారు. దీంతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 26కి చేరిందని, ఇంకా 82 మంది జాడ తెలియాల్సి ఉందని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. మరణించిన ఈ ఇద్దరు మహిళల్లో ఒకరిని 32 ఏళ్ల మహి మధు తిర్కట్‌గా గుర్తించారు. ముంబైకి 80కిలోమీటర్ల దూరంలో కోస్తా జిల్లాలో కొండ వాలుపై ఉన్న గిరిజన గ్రామం ఇర్షల్వాడిలో రాత్రి భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. గ్రామంలోని 48 ఇళ్లలో కనీసం 17 ఇళు ్ల పూర్తిగా కొండచరియల శిథిలాల కింద సమాధి అయ్యాయి.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి



- అన్నమయ్య జిల్లాలో లారీని ఢీకొట్టిన ఆర్టీసి బస్సు
- ముగ్గురు మృతి, 8 మందికి తీవ్రగాయాలు

**పుల్లంపేట:** అన్నమయ్య జిల్లా, పుల్లంపేట దగ్గర శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాధంలో ముగ్గురు మృతి చెందారు. ఎదురుగా వస్తున్న లారీని ఆర్టీసి బస్సు ఢీ కొట్టడంతో జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 8 మందికి తీవ్ర గాయాపడ్డారు. క్షతగాత్రులను రాజంపేట ప్రభు త్వాసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి పోలీ సులు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతు ల కుటుంబాలకు సమాచారాన్ని అందించారు. తిరుపతి నుంచి కడపకు వస్తుండగా ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.

# బియ్యం ఎగుమతులపై భారత్ నిషేధం

## - అమెరికాలో స్టోర్ల ముందు ఎన్నారైల బారులు -




**అమెరికా:** తెల్ల బియ్యం ఎగుమతులపై కేంద్రం గురువారం నిషేధం విధించటంతో దాని ప్రభావం అమెరికాలో కనిపించింది. రానున్న పండుగల సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని రిటైల్ ధరలను అదుపులో ఉంచటానికి, దేశీయంగా సరఫరాను పెంచటానికి వీలుగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. బాస్మతీయేతర తెల్ల బియ్యం నిషేధానికి సంబంధించి కేంద్రం ప్రకటన తరువాత అమెరికాలోని ఎన్నారైలు ఉలిక్కిపడ్డారు. ఎన్నారైలు బియ్యం కోసం దుకాణాల ముందు బారులు తీరారు. అగ్ర రాజ్యంలోని ఇండియన్ స్టోర్స్ వద్ద బియ్యం కోసం తోపులాటలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయి. ఇదే అదనుగా.. బియ్యం ధరలను వ్యాపారులు అమాంతం పెంచేశారు. కొన్ని స్టోర్స్ ముందు ధరలు పెరిగినట్లు బోర్డులు పెట్టి మరీ అమ్మేస్తున్నారు. ఆహారంలో ప్రధానంగా అన్నం ఎక్కువగా తీసుకునే దక్షిణాది రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా ఉండే అమెరికా, కెనడాలోని పలు ప్రాంతాల్లో జనం సూపర్ మార్కెట్‌లకు పరుగులు తీశారు. నెలల పాటు సరిపడా బియ్యం కొనుగోలు చేసేలా ఒక్కొక్కరు పదుల కొద్దీ బియ్యం సంచులు కొనుగోలు చేసి కారుల్లో వేసుకుని వెళుతుండటంతో చాలా దుకాణాల్లో ఒక వ్యక్తికి ఒక బ్యాగు మాత్రమే ఇస్తామంటూ బోర్డులు కూడా పెట్టారు. ఇదే అదనుగా కొన్ని స్టోర్లలో 18 డాలర్లు ఉండే బియ్యం బ్యాగును 50 డాలర్లకు పెంచి అమ్ముతున్నట్లు కొందరు ఎన్నారైలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. కాగా భారత ప్రభుత్వ ప్రకటనను ఆధారంగా చేసుకుని కొందరు దిగుమతిదారులు, స్టోర్ల యజమానులు కృత్రిమంగా ధరలు పెంచారనే ఆరోపణలు కూడా వచ్చాయి.

గత పదిరోజుల్లో

## ఉరుగ్వే తీరానికి కొట్టుకొచ్చిన 2,000 పెంగ్విన్‌ల కళేబరాలు



**పరాగ్వే:** గత 10 రోజుల్లో చనిపోయిన 2,000 పెంగ్విన్‌లు తూర్పు ఉరుగ్వే తీరానకి కొట్టుకోచ్చాయి. మెగెల్లానిక్ పెంగ్విన్‌లు, పెంగ్విన్ పిల్లలు, అట్లాంటిక్ మహాసముద్రంలో చనిపోయాయి, ప్రవాహాల ద్వారా ఉరుగ్వే తీరాలకు తీసుకువెళ్లినట్లు పర్యావరణ మంత్రిత్వ శాఖ జంతుజాలం విభాగం అధిపతి కార్మెన్ లీజాగోయెన్ తెలిపారు. "ఇది నీటిలో మరణాలు. తొంభై శాతం కొవ్వు నిల్వలు లేకుండా, ఖాళీ కడుపుతో వచ్చే యువ నమూనాలు" అని ఆమె చెప్పారు. మెగెల్లానిక్ పెంగ్విన్‌లు దక్షిణ అర్జెంటీనాలో గూడు కట్టుకున్నాయి. దక్షిణ అర్ధగోళంలో శీతాకాలంలో, వారు ఆహారం, వెచ్చని నీటి కోసం ఉత్తరాన వలసపోతారు, బ్రెజిలియన్ రాష్ట్రమైన ఎస్పిరిటో శాంటో తీరానికి కూడా చేరుకుంటారు. లగునా డి రోచా రక్షిత ప్రాంతం యొక్క డైరెక్టర్ హెక్టర్ కేమారిస్ మాట్లాడుతూ, అట్లాంటిక్ తీరానికి ఆరు మైళ్ల (10 కిలోమీటర్లు) పొడవునా 500కంటే ఎక్కువ పెంగ్విన్‌లు చనిపోయినట్లు చెప్పారు. పర్యావరణ న్యాయవాదులు మాగెల్లానిక్ పెంగ్విన్ మరణాల పెరుగుదలకు మితిమీరిన చేపలు పట్టడం, అక్రమ చేపలు పట్టడం కారణమని చేప్పారు. జూలై మధ్యలో ఆగ్నేయ బ్రెజిల్‌ను తాకిన అట్లాంటిక్‌లోని ఉపఉష్ణమండల తుఫాను బహుశా ప్రతికూల వాతావరణం కారణంగా బలహీనమైన జంతువులు చనిపోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మిస్టర్ టెసోర్ మాట్లాడుతూ రాజధాని మాంటెవీడియోకు తూర్పున ఉన్న మాల్డోనాడో యొక్క బీచ్‌లలో పెంగ్విన్‌లతో పాటు, చనిపోయిన పెట్రెల్స్, ఆల్బాట్రాస్‌లు, సీగల్స్, సముద్ర తాబేళ్లు, సముద్ర సింహాలను కూడా కనుగొన్నట్లు చెప్పారు.

## రూ. 1200 కోట్లతో లండన్‌లో భారీ బవంతి కొనుగోలు చేసిన బారత కుబేరుడు



**లండన్:** బ్రిటన్‌లోని లండన్ మహానగరంలో ఓ భవంతిని భారత కుబేరుడు రవి రుయా కళ్లు చెదిరే ధరకు కొనుగోలు చేశారు. రష్యా స్థిరాస్తి పెట్టుబడుల వ్యాపారి ఆండ్రీ గోంచారెంకోకు చెందిన ఓ భారీ భవంతిని రవి రుయా రూ.1,200 కోట్లకు కొనుగోలు చేశారు. గత కొన్నేళ్ల కాలంలో యూకే రాజధానిలో జరిగిన భారీ గృహ కొనుగోళ్లలో ఇదొకటిగా నిలిచింది. పెట్టుబడుల సంస్థ ఎస్సార్ గ్రూప్‌నకు రవి రుయా సహ యజమానిగా ఉన్నారు. తమ కుటుంబం తరపున తాజా భవంతిని కొన్నారు. లండన్ లోని ఖరీదైన ప్రాంతం రీజెంట్స్ పార్క్ ఏరియాలో ఉంది. కాగా ఈ భవనానికి గతంలో బ్రిటన్ కన్జర్వేటివ్ పార్టీ మద్దతుదారుడు రాజ్ కుమార్ బాగ్రి యజమానిగా ఉన్నారు. ఇది చేతులు మారుతూ చివరికి రవి రుయా చేతికి వచ్చింది.

## క్లస్టర్ బాంబులను ప్రయోగించిన ఉక్రెయిన్



**మాస్కో:** రష్యా సరిహద్దుల్లోని పశ్చిమ బెల్గోరోడ్ ప్రాంత గ్రామం జురావ్లెవ్కాపై ఉక్రెయిన్ శుక్రవారం క్లస్టర్ బాంబులతో దాడి చేసిందని బెల్గోరోడ్ గవర్నర్ శనివారం తెలిపారు. బెల్గోరోడ్ ప్రాంతంలో, జురావ్లెవ్కా గ్రామం వద్ద బహుళ రాకెట్ లాంచర్ నుండి 21 ఫిరంగి గుండ్లు, మూడు క్లస్టర్ బాంబులను ఉక్రేనియన్ సైన్యం ప్రయోగించిందని గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్కోవ్ చెప్పారు. ఈ దాడుల్లో ప్రాణ నష్టం జరగలేదన్నారు.

## బంగ్లాదేశ్‌లో చెరువులో పడ్డ బస్సు

### - 17 మంది మృతి, 35 మందికి గాయాలు -



**ఢాకా:** బంగ్లాదేశ్‌లో రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి బస్సు పడిపోవడంతో 17 మంది మృతి చెందగా, 35 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో ఏడుగురు మైనర్లు, ఐదుగురు మహిళలు ఉన్నారు. జలకతి సదర్ జిల్లాలోని ఛత్రకాండ ప్రాంతంలో శనివారం బస్సు రోడ్డు పక్కన ఉన్న చెరువులోకి పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రుల్లో ముగ్గురు చిన్నారులు, ఎనిమిది మహిళలు ఉన్నారు. ఆటో రిక్షాకు దారి ఇస్తుండగా బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో చెరువులో పడిపోయిన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

## క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించిన ఉత్తర కొరియా



**సియోల్:** కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు ముసురుకుంటున్న పరిస్థితుల్లో ఉత్తర కొరియా శనివారం దక్షిణ కొరియా సముద్ర జలాల్లోకి క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించింది. దక్షిణ కొరియా తీరంలో అమెరికా అణ్వాయుధ సామర్థ్యం గల జలాంతర్గామిని మోహరించటంతో తమ దేశ భద్రతకు ముప్పు వాటిల్లే పరిస్థితి వస్తే అణ్వాయుధాల ప్రయోగానికి వెనుకాడబోమని ఉత్తర కొరియా హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో దక్షిణ కొరియా సమీప సముద్ర జలాల్లో క్షిపణి ప్రయోగాల ప్రకంపనలను గుర్తించింది. వీటిపై విశ్లేషణకు అమెరికాతో కలిసి పనిచేస్తున్నామని దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. ఇలా ఉంటే ఉత్తర కొరియా అణ్వాయుధ ప్రయోగానికి దిగితే ఆ దేశంలో కిమ్ జోంగ్ ఉన్ పాలన ఆ రోజుతో అంతం అయినట్లేనని దక్షిణ కొరియా హెచ్చరించింది.